జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 275 విశాఖపట్నం శుక్రవారం 02 జూన్2023 8 పేజీలు వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.


## ఏపీ కురుక్షేత్రంలో...

# డీబీటీ.. డీపీటీ మధ్య యుద్ధం..

### 52 లక్షల మంది రైతన్నలకు రూ. 3923.21 కోట్ల రైతు భరోసా సాయం

### కర్నూలు జిల్లా పత్తికొండలో నిధులు విడుదల చేసిన సీఎం జగన్






కర్నూలు : ఏపీ కురుక్షేత్రంలో డీబీటీ.. డీపీటీ మధ్యే యుద్ధమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం కర్నూలు జిల్లా పత్తికొండలో నిర్వహించిన రైతు భరోసా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బటన్ నొక్కి రైతుల ఖాతాలో పెట్టుబడి సహాయం జమ చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నారు. ఆ రైతు పంట వేసే నాటి నుంచి కోత కోసే వరకు ఏ రకంగానూ ఇబ్బంది పడకూడదని అన్ని వసతులను రైతు భరోసా కేంద్రం రూపంలో సొంతూళ్లోనే ఏర్పాటు చేశామని వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. నాడు వ్యవసాయం దండగ అని చంద్రబాబు విమర్శిస్తే.. నేడు అదే రైతన్నను రాజుగా నిలిపి వ్యవసాయాన్ని పండగలా మార్చామన్నారు. విత్తనాలు మొదలు పంట కోతల అనంతరం ధాన్యాన్ని మద్ధతు ధరకు కొనుగోలు చేయడం వరకు మీ బిడ్డ ప్రభుత్వం రైతన్నల వెంటే ఉంటుందన్నారు. రైతన్నల ముఖాల్లో చిరునవ్వు చూడటమే మీ బిడ్డ లక్ష్యమన్నారు. మీ ప్రేమానురాగాలకు రెండు చేతులూ జోడించి నమస్కరిస్తున్నానన్నారు. ఏపీ కురుక్షేత్రంలో డీపీటీ.. డీబీటీ మధ్య యుద్ధం జరుగుతుందని.. మీ బిడ్డ ప్రభుత్వంలో పేదలు.. రైతన్నలకు మంచి చేయాలని చూస్తుంటే, అది భరించలేని చంద్రబాబు కడుపుమంటతో ఆ నిధులను తన బినామీలకు దోచుకో.. పంచుకో.. తినుకో.. పాలసీలో పంచి పెట్టేందుకు కుట్రలు చేస్తున్నారని సీఎం జగన్ విమర్శించారు. చంద్రబాబు మన పథకాలు.. పనులను కాపీ కొడుతున్నారని.. వైఎస్సార్ సీపీ పథకాలన్నీ కలిపి టీడీపీ మేనిఫెస్టో పేరుతో చంద్రబాబు పులిహోరా కలిపారని.. బిస్మిల్లాబాత్ చేశారని సీఎం జగన్ చంద్రబాబుపై విరుచుకుపడ్డారు. సీఎంగా పనిచేసినంత కాలం ప్రజలకు ఏం మంచి చేయలేక.. ఇప్పుడు పొత్తుల కోసం పాకులాడుతున్నారని విమర్శలు గుప్పించారు. చంద్రబాబుకు క్యారెక్టర్, ఒరిజినాలిటీ రెండూ లేవని సీఎం జగన్ విమర్శించారు.

# మణిపూర్ హింసాకాండపై హైకోర్టు రిటైర్డ్ జడ్జీతో దర్యాప్తు : అమిత్‌షా



ఇంఫాల్ : మణిపూర్‌లో చెలరేగిన హింసాకాండపై హైకోర్టు రిటైర్డ్ జడ్జీ నేతృత్వంలో కమిటీతో విచారణ చేపట్టనున్నట్లు కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారు. మణిపూర్ పోలీస్ చీఫ్ పి. దౌంగెల్‌ను తొలగించి, ఆయన స్థానంలో రాజీవ్ సింగ్‌ను నియమిస్తున్నట్లు ప్రకటించారు. మణిపూర్‌లో నాలుగు రోజుల పర్యటన సందర్భంగా వరుస సమావేశాల అనంతరం గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో సుస్థిరతను పునరుద్ధరించే ప్రణాళికలో భాగంగా హింసాకాండపై విచారణ, శాంతి కమిటీలను నియమిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర గవర్నర్, భద్రతా సలహాదారు కులదీప్ సింగ్ మరియు సివిల్ సొసైటీ సభ్యుల నేతృత్వంలో శాంతి కమిటీ ఏర్పాటు కానుందని వెల్లడించారు.హింసాకాండకు సంబంధించి ఆరు కేసులను సిబిఐ విచారించనుందని, కేంద్రం మార్గదర్శకత్వంలో సిబిఐ దర్యాప్తును నిర్వహిస్తుందని అన్నారు. భద్రతా సిబ్బంది నుండి ఆయుధాలను దోచుకున్న ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ హింసాకాండలో మరణించిన వారి కుటుంబాలకు మణిపూర్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలిసి రూ. 10 లక్షల పరిహారాన్ని అందిస్తాయని ప్రకటించారు. డిబిటి ద్వారా పరిహారం అందించబడుతుందని అమిత్ షా పేర్కొన్నారు. అయితే మణిపూర్‌లో హింసాగ్నికి ఆజ్యం పోషించింది పాలక పెద్దలేనన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్ బీరేన్ సింగ్‌కు, బిజెపి రాజ్యసభ సభ్యులు లెయిసెంబా సనజావోబాకు ప్రమేయముందని తీవ్రమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో హింసాకాండకు ఆజ్యం పోసిందని వీరిద్దరి పాత్రపై దర్యాప్తు జరిపించాలని మణిపూర్ గిరిజనుల ఫోరం – ఢిల్లీ (ఎంటిఐఎఫ్‌డి) బుధవారం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

# పారామిలటరీతో చర్చలను నిలిపివేసిన సూడాన్ ఆర్మీ



కార్టూమ్ : పారామిలటరీ ర్యాపిడ్ సపోర్ట్ పోర్సెస్ (ఆర్‌ఎస్‌ఎఫ్)తో కాల్పుల విరమణ చర్చలను నిలిపివేసినట్లు సూడాన్ ఆర్మీ బుధవారం ప్రకటించింది. జెద్దాహ్ లోని ఓడరేవు నగరంలో ఆర్‌ఎస్‌ఎఫ్‌తో కొనసాగుతున్న చర్చల్లో సూడాన్ ఆర్మీ ప్రతినిధి బృందం పాల్గొనదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఆస్పత్రులు, పరిసరప్రాంతాలతో సహా పౌర ప్రాంతాల నుండి వైదొలగాలన్న నిబంధనను ఆర్‌ఎస్‌ఎఫ్ ఉల్లంఘించిందని ఆ వర్గాలు వెల్లడించాయి. సూడాన్ ఆర్మీ, ఆర్‌ఎస్‌ఎఫ్‌ల మధ్య వారం రోజుల కాల్పుల విరమణ ఒప్పందం సోమవారంతో ముగియడంతో.. మరో ఐదురోజుల పాటు పొడిగించేందుకు ఇరు బృందాలు అంగీకరించిన సంగతి తెలిసిందే. అయితే సూడాన్ రాజధాని కార్టూమ్‌కు పశ్చిమాన ఒమ్‌దుర్మాన్‌లోని అల్ మొహందిసీన్ జిల్లాలో బుధవారం ఉదయం ఘర్షణలు జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు పేర్కొన్నారు. దీంతో కార్టూమ్ మరియు ఓమ్‌దుర్మాన్‌లను కలిపే అల్ –ఫాతిహాబ్ వంతెనను ఆర్మీ మూసివేసింది. అయినప్పటికీ ఆ ప్రాంతంపై యుద్ధ విమానాలు తిరుగుతున్నాయని ఆర్మీ పేర్కొంది. కార్టూమ్‌లోని తమ స్థావరాలపై ఆర్మీ బాంబు దాడి చేసిందని, కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఆర్మీ ఉల్లంఘించిందని ఆర్‌ఎస్‌ఎఫ్ ఆరోపించింది. ఈ ఏడాది ఏప్రిల్ 15 నుండి సూడాన్‌లో ఆర్మీ, ఆర్‌ఎస్‌ఎఫ్‌ల మధ్య యుద్ధం జరుగుతోంది. ఈ పోరులో ఇప్పటివరకు 800 మందికి పైగా మరణించారు. సుమారు 14 లక్షల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు.



### కేంద్ర ప్రభుత్వాన్ని ప్రజలు తరిమికొడతారు: మహవీర్ ఫోగట్

చండీగఢ్ : బ్రిటీషర్ల తరహాలో మోడీ ప్రభుత్వాన్ని ప్రజలు తరిమి కొడతారని మాజీ రెజ్లర్, ద్రోణాచార్య అవార్డు విజేత మహవీర్ ఫోగట్ మండిపడ్డారు. హర్యానాలోని తన స్వగ్రామం బలైలో గురువారం మీడియాతో మాట్లాడారు. రెజ్లర్లకు రైతు సంఘాల నేత రాకేష్ తికాయత్ మద్దతు ఇవ్వడంపై స్పందిస్తూ.. దేశ కుమార్తెల బాధను రైతు నేతలు అర్థం చేసుకున్నారని, దేశం మొత్తం ఇప్పుడు కలిసికట్టుగా రెజ్లర్ల పక్షాన నిలబడిందని అన్నారు. వారి ఉద్యమం నిర్ణయాత్మక దశకు చేరుకున్నదని చెప్పారు. ఖాప్ పంచాయతీల నుంచి సామాజిక, రైతు సంఘాల వరకూ దేశ ప్రజలు భారీ ఉద్యమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. బలై గ్రామానికి పేరుతెచ్చిన ఫోగట్ సిస్టర్స్‌కు సంఘీభావంగా, మహిళా రెజ్లర్లకు న్యాయం జరగాలని కోరుతూ గ్రామ స్తులు పంచాయత్ నిర్వహించాలని నిర్ణయించారు. తాను అన్నీ పణంగా పెట్టి తన కుమార్తెలు పతకాలు సాధించే దిశగా తీర్చిదిద్దానని, కానీ ఇప్పుడు వారి పరిస్థితి దయనీయంగా ఉందని మహవీర్ ఆందోళన వ్యక్తం చేశారు.

## ప్రతిపక్షాలు కలిస్తే...

# బిజెపి ఓటమి ఖాయం

### అమెరికా పర్యటనలో రాహుల్



శాంటాక్లారా : ప్రతిపక్షాలు సరిగా కలిస్తే బీజేపీ ఓటమి ఖాయమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారు. ప్రతిపక్షాల మధ్య పొత్తు కోసం తాము కృషి చేస్తున్నామనీ, తమ ప్రయత్నాలు సజావుగా సాగుతున్నాయని ఆయన అన్నారు. ఇటీవల కర్నాటకలో జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ సాధించిన విజయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. అమెరికా పర్యటనలో ఉన్న రాహుల్ కాలిఫోర్నియా యూనివర్సిటీ సిలికాన్ వ్యాలీ క్యాంపస్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. ఆహుతులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిస్తూ బీజేపీ బలహీనతలను తాను స్పష్టంగా చూస్తున్నానని వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు ఏకమైతే బీజేపీ పరాజయం తప్పదని చెప్పారు. కర్నాటకలో బీజేపీతో పోరాడి కాంగ్రెస్ విజయం సాధించిందనీ, అయితే ఆ ఎన్నికలలో తాము ఉపయోగించిన అస్త్రాలు ఎవరికీ అర్థం కాలేదని రాహుల్ తెలిపారు. ఆ ఎన్నికలలో కాంగ్రెస్ పూర్తి భిన్నమైన వైఖరి అవలంబించిందని అన్నారు. భారత్ జోడో యాత్ర కూడా తమ విజయానికి బాటలు వేసిందని చెప్పారు. కర్నాటక ఎన్నికలలో కాంగ్రెస్ పెట్టిన ఖర్చు కంటే బీజేపీ పది రెట్లు ఎక్కువ ఖర్చు చేసిందని తెలిపారు. దేశంలో బీజేపీని ఓడించాలంటే ప్రత్యామ్నాయం అవసరమని, ప్రతిపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి పోరాడాలని అభిప్రాయపడ్డారు. కేవలం ప్రతిపక్షాలు ఏకమైతే సరిపోదని, ఆ పార్టీకి ఓ ప్రత్యామ్నాయ విజన్ కూడా అవసరమని రాహుల్ చెప్పారు. అందులో తొలి అడుగుగా భారత్ జోడో యాత్ర నిలుస్తుందని అన్నారు. ఈ యాత్ర పట్ల ప్రతిపక్ష పార్టీలు అసమ్మతి వ్యక్తం చేయలేదని చెప్పారు. ప్రధానమంత్రి అభ్యర్థిని కాంగ్రెస్ అధ్యక్షుడు నిర్ణయిస్తారని ఒక ప్రశ్నకు జవాబుగా రాహుల్ చెప్పారు. దేశంలో ప్రతి ఒక్క పౌరుడి అభిప్రాయాన్ని గౌరవించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఆయన మండిపడుతూ అది ప్రజలను భయపెడుతోందని, దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోందని చెప్పారు. ప్రజలతో మమేకం కావడానికి అవసరమైన సాధనాలన్నింటినీ బీజేపీ–ఆర్‌ఎస్‌ఎస్‌లు తమ గుప్పెట్లో పెట్టుకున్నాయని, అందుకే పాదయాత్ర చేపట్టి ప్రజల కష్టసుఖాలు తెలుసుకున్నానని రాహుల్ అన్నారు.

# స్టాలిన్‌ను కలిసిన కేజ్రీవాల్..

### ఢిల్లీపై కేంద్రం ప్రత్యేక ఆర్డినెన్స్‌ను వ్యతిరేకించాలని వినతి



చెన్నై: తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్‌ను ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కలిశారు. ఢిల్లీపై కేంద్రం తెచ్చిన ప్రత్యేక ఆర్డినెన్స్‌ను వ్యతిరేకించాలని కోరారు. ఢిల్లీలో అధికారుల పోస్టింగులకు సంబంధించి కేంద్రం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌పై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) చీఫ్ అయిన అరవింద్ కేజ్రీవాల్ పోరాడుతున్నారు. ఈ ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా విపక్ష పార్టీల మద్దతును ఆయన కూడగడుతున్నారు. ఇందులో భాగంగా పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌తో కలిసి తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్‌ను గురువారం కలిశారు.


జై భీమ్

మీరేంతో మీకంత - మేమేంతో మాకంత

రాష్ట్రాలలో ఉన్న OC వర్గాలు రిజర్వేషన్స్ వలన ఆ వర్గాలకు నష్టం జరుగుతోందని బాధపడుతున్నారు

అందువల్ల

అన్ని వర్గాలకు సమన్యాయం జరగాలంటే... అంబేడ్కర్ ప్రతిపాదించిన జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కల్పించి అన్ని కులాలను ABCD లుగా విభజించి సమన్యాయం చేయడానికి 75 సం.ల తరువాత మొట్టమొదటి సరిగా AP,TS లో ఉన్న 1,20,000 మంది PARS సభ్యులు మద్దతు ఇస్తున్నారు

మరి మీరు కూడా www.puleambedkarrajyadhikarasamithi.com వెబ్సైట్ ద్వారా మెంబర్ గా చేరి మద్దతు తెలుపగలరా ?

శివ భాగ్యరావు బహుజన్,IRS-vrs
నేషనల్ కన్వీనర్

పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)

జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

## "జర్నలిస్టులు - భాష పరిజ్ఞానం - పదునైన భాష వాడకం"పై ప్రత్యేక ప్రసంగం



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి మే. 1: "జర్నలిస్టులు - భాష పరిజ్ఞానం - పదునైన భాష వాడకం" అంశం పై ఈ శనివారం (03-06-23) రాష్ట్ర ప్రభుత్వ కమ్యూనికేషన్స్ సలహాదారు శ్రీ జి.వి.డి. కృష్ణ మోహన్ ప్రత్యేక ప్రసంగం.సి.ఆర్. మీడియా అకాడమీ ఆధ్వర్యం లో నిర్వహిస్తోన్న "డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులతో పాటు, రాష్ట్రం లోని వర్కింగ్ జర్నలిస్టులకు ఆన్ లైన్ అవగాహనా తరగతుల్లో భాగంగా ఈ శనివారం (03-06-23) న రాష్ట్ర ప్రభుత్వ కమ్యూనికేషన్స్ సలహాదారు జి.వి.డి. కృష్ణ మోహన్ ప్రత్యేక ప్రసంగం ఇవ్వ నున్నారని ఆ సంస్థ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు. "జర్నలిస్టులు - భాష పరిజ్ఞానం - పదునైన భాష వాడకం", అనే అంశం పై శనివారం ఉదయం 9నుంచి 10 గంటల వరకు జి.వి.డి. కృష్ణ మోహన్ ప్రసంగిస్తారని ఆ ప్రకటన లో చైర్మన్ పేర్కొన్నారు. పత్రికా రంగంలో విశేష అనుభవం కలిగిన జి.వి.డి. కృష్ణ మోహన్ అనుభవాన్ని ప్రసంగ రూపంలో అందించడం గొప్ప అవకాశమని,"డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులు, వర్కింగ్ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అదే రోజు "నేటి ప్రసార మాధ్యమాలు" అనే అంశంపై రిటైర్డ్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఆర్. అనంత పద్మనాభ రావు ఉదయం 8నుంచి 9గంటల వరకు ప్రత్యేక ప్రసంగం ఇస్తారని, డిప్లొమా ఇన్ జర్నలిజం" కోర్సు విద్యార్థులు, వర్కింగ్ జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.జూమ్ అప్లికేషన్ ద్వారా అవగాహన తరగతులకు హాజరవ్వటానికి కావాల్సిన వివరాలు :

Meeting ID: 815 9892 6979

Passcode: 12345

## రెజ్లర్లపై వేధింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి




ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : మహిళా రెజ్లర్లపై వేధింపులకు పాల్పడిన బ్రిడ్జ్ భూషణ్ చరణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలని వామపక్ష, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.గురువారం దేశవ్యాప్తంగా వామపక్ష ప్రజా సంఘాల ఆందోళనలో భాగంగా పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అంజిబాబు, ఉపాధ్యక్షులు పీ ఈరన్న, సిఐటియు అధ్యక్ష, కార్యదర్శులు తిప్పన్న, గోపాల్, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు భరత్, శ్రీనివాసులు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడారు. రెజ్లర్లు ఆందోళన చేపట్టి 36 రోజులు కావస్తున్నా కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవం విచారకరమన్నారు. క్రీడాకారులకున్న హక్కులను రక్షించాలని, వేధింపులు ఆరికట్టాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే రోజులలో పెద్ద ఎత్తున ఆందోళనకు ప్రజా సంఘుల ఆధ్వర్యంలో చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, ఎస్ఎఫ్ఐ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు ..

## కార్పొరేట్ ,ప్రైవేట్ విద్యాసంస్థల్లో జరుగుతున్న ఫీజుల దోపిడీని అరికట్టండి :పి.డి.ఎస్.యు



నందికొట్కూరు ప్రజాపాలన ప్రతినిధి : నందికొట్కూరు డివిజన్ పరిధిలోని కార్పొరేట్ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల్లో వివిధ రకాల పేర్లతో జరుగుతున్న ఫీజుల దోపిడీ అరికట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పి.డి.ఎస్.యు)జిల్లా అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగరాజు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలోని సీనియర్ అసిస్టెంట్ రమేష్ కి విద్యారంగ సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ,జిల్లా ప్రధాన కార్యదర్శి కె.నాగరాజు మాట్లాడుతూ నందికొట్కూరు డివిజన్ పరిధిలోని కార్పొరేట్ విద్యాసంస్థలైన నారాయణ,శ్రీ చైతన్య మరికొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల వారు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అనేక రకాల పేర్లతో విచ్చలవిడిగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. విద్యాసంవత్సరం ప్రారంభించడానికి ముందే విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి పుస్తకాలు, యూనిఫారం,స్పెషల్ ఫీజు పేర్లతో వేలాది రూపాయలు వసూలు చేస్తున్నారని అన్నారు.విద్యాశాఖ అధికారులు నిద్రావస్థలో ఉండడం వలన విద్యను అంగడి సరుకుగా మారుస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే తనిఖీలు నిర్వహించి అక్రమ ఫీజులు వసూళ్లు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో అక్రమ ఫీజులు వసూళు చేస్తున్న విద్యాసంస్థల వద్ద ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి.వై.ల్ జిల్లా నాయకులు నవీన్ కుమార్, పి.డి.ఎస్.యు నందికొట్కూరు డివిజన్ నాయకులు క్రాంతి కుమార్,వేణు,ఉదయ్ ,రాజేష్ పాల్గొన్నారు..

## ఎమ్మెల్సీ కవితకు సన్మానం



గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: ఎమ్మెల్సీ తమటం కల్పలత ని దుశ్శాలువా, పూల బొకే తో Democratic PRTU GNT జిల్లా అధ్యక్షులు జువ్వా జ్ఞానేశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు & national awardee గ్రహీత శ్రీ ఉప్పాల రామ్మోహనరావు , ప్రసాద్ , అనిల్ కుమార్ లు సన్మానించడం జరిగింది. శ్రీమతి తమటం కల్పలత గారికి , రామ్మోహనరావు గారు వారి టీం కలసి వారి యొక్క కార్యక్రమాలు , ముఖ్యంగా , చేతి వ్రాత శిక్షణను విధ్యార్ధులకు ఉచితంగా నేర్పడం గురించి వివరించడం జరిగింది. వారి సర్వీసు ను ఇంకా విశాల ధృక్పధంతో , చాలా మంది ప్రభుత్వ పాఠశాలల విధ్యార్ధులకు అందేలా అవకాశం ఇప్పించగలరని శ్రీమతి కల్పలత గారిని కోరడం జరిగింది. మేడమ్ కల్పలత గారు చక్కగా స్పందిస్తూ ఖచ్చితంగా ప్రభుత్వ పాఠశాలల విధ్యార్ధులు అందరికీ చేతి వ్రాత నేర్చుకునే విధంగా మీ అందరి సర్వీసు ను ఉపయోగించుకుంటామని తెలియపరచడం జరిగింది. అదేవిధంగా శ్రీ ఉప్పాల రామ్మోహనరావు , SA(MAT) , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత , వారు విధ్యా రంగంలో చేస్తున్న సేవలకు గాను , వారిని సోదరి , ఎమ్మెల్సీ తమటం కల్పలత గారు దుశ్శాలువా తో సత్కరించి , గౌరవించడమైనది. మేడమ్ గారు స్పందించిన విధానానికి ధన్యవాదాలు తెలియపరచడం జరిగింది.

## ఆర్ అండ్ ఆర్ కోలనిలో వాటర్ ట్యాంక్ ప్రారంభించిన ఎమ్మెల్యే చంటిబాబు



గోకవరం. ప్రజా పాలన జూన్ 1: గోకవరం మండలం కృష్ణున్నిపాలెం పంచాయతీ పరిధిలోని ఆర్ అండ్ ఆర్ కోలనిలో గురువారం జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు చేతుల మీదుగా నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంకును ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహార్తిని తీర్చడం కోసం, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా మంచినీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి - టిడిపి ఉచిత హామీలు ప్రజా భవిష్యత్తుకు ప్రమాదకరం

**రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి-మౌలిక వసతులే ప్రామాణికం : బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నీరుకొండ వీరన్నచౌదరి**



గోకవరం, ప్రజాపాలన జూన్ 1: రాష్ట్రంలో రెండు ప్రధాన కుటుంబ పార్టీలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ లు ప్రకటిస్తున్న పార్టీల మేనిఫెస్టోలలో ఉచిత పథకాలు అనేవి భావితరాల ప్రజలకు ప్రమాదకరమని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు నీరుకొండ వీరన్న చౌదరి పేర్కొన్నారు . పార్టీలు ప్రకటిస్తున్న ఉచిత పథకాలు పై అయన స్పందిస్తూ ఏ ప్రభుత్వాలు ప్రజలకు విద్యా, వైద్యం, నిరుపేదలకు పక్కా గృహాలు, ఉద్యోగ అవకాశాలుతో పాటు అహర ఉత్పత్తుల సంక్షేమం కల్పించాలని అన్నారు. రాష్ట్రంలో ఇరు పార్టీలు తమకు అనుకూలంగా ఓట్లును మలుసుకునేందుకు రాష్ట్రంలో తెలుగుదేశం, వైసీపీ పార్టీలు ముందు చూపు లేకుండా రాష్ట్ర ప్రజలను మభ్యపెట్టి పబ్బం గడుపుతున్నారని అయన మండిపడ్డారు . ఎ ప్రభుత్వం అయిన ఎన్నికల్లో వాగ్దానాలతో రాష్ట్ర అర్దిక అభివృద్ధి మౌలిక సదుపాయాలు కల్పన, యుతకు ఉద్యోగాలు, ప్రజా సంక్షేమం ద్వారా ప్రజలను, రాష్ట్రన్ని ముందుకు తీసుకు వెళ్లాలి అని, అనైతికం తో ప్రజలు తమ సొంతంగా ఎదుగుదలకు అభివృద్ధి చేసుకొని తమ వనరులు తమే సృష్టించుకొని ముందుకు వెళ్లేలా ప్రోత్సాహం ప్రభుత్వాలు ఇవ్వాలన్నారు . అంతే తప్ప అన్ని ఇంటికి అందజేసి కుటుంబాల అభివృద్ధిని, వ్యస్టికరణను ఇరు ప్రభుత్వాలు అడ్డుకుంటున్నారన్నారు. ఉచిత పథకాలు అనేవి పరిమితమైన పద్దతిలో ఉండాలి తప్ప, హెచ్చు మీరకుడదని, ప్రభుత్వాల సహకారంతో మానవుడు తమకు కావలసిన వనరులు సృష్టించుకొవాలన్నారు. ప్రజలు ఉచిత పథకాలకు తలోగి దేశాన్ని , రాష్ట్రాన్ని వెనక్కి తీసుకువెళ్లేందుకు ఉచిత పథకాలకు ఆశించి అత్యాశకు లోను కావద్దని సూచించారు. దేశంలో కరొనా విపత్కర పరిస్థితులలో ప్రధాని నరేంద్రమోడీ ముందుచూపుతో దేశ అభివృద్ధికి, సంక్షేమం కోసం అహర్నిశలూ శ్రమించి నేడు ప్రపంచ స్థాయిలోనే భారతదేశానికి మంచి ఘనతను సాధించారని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు నీరుకొండ వీరన్న చౌదరి రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు.

## మగబిడ్డకు జన్మనిచ్చిన మతి స్థిమితం లేని మహిళ



గోకవరం ప్రజా పాలన జూన్ 1: మతిస్థిమితం లేని మహిళ మగ బిడ్డకు జన్మనిచ్చిన సంఘటన గురువారం మండల కేంద్రంలోని గోకవరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగింది. ఆసుపత్రి వైద్య సిబ్బంది స్థానికులు కథనం ప్రకారం మతిస్థిమితం లేని ఒక మహిళ బుధవారం రాత్రి సమయంలో పురిటి నొప్పులతో బాధపడుతూ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏడుస్తుండగా ఆసుపత్రి సిబ్బంది స్టాఫ్ నర్స్ ప్రశాంతి, స్వీపర్ మిరప పాప గమనించి ఆ మహిళని ఆసుపత్రిలో చేర్చి పురుడు పోశారు. గురువారం సుమారు తెల్లవారు జాము ఐదు గంటలకు మతిస్థిమితం లేని ఆమహిళ పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిందన్నారు. ఈమె పేరు పూర్తిగా తెలియపరచడం లేదని, కొద్దిసేపు ఒక విధముగా మరికొద్దిసేపు మరో విధంగా మాట్లాడుతున్నదన్నారు. తల్లి బిడ్డ క్షేమంగానే ఉన్నారని ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారిణి డాక్టర్ వనజ కుమారి తెలిపారు. చంటి బిడ్డ ఆరోగ్యంగా రెండున్నర కేజీల బరువుతో ఆరోగ్యంగా ఉన్నాడని పిల్లల డాక్టర్ ఝాన్సీ రాణి తెలిపారు . ఈ విషయమై గోకవరం పోలీసులకు సమాచారం తెలియజేశామని డాక్టర్ వనజ కుమారి తెలిపారు. పోలీసులు ఐసిడిఎస్ అధికారులకు తెలియజేయడంతో స్పందించిన ఏసి డిపిఓ పి వరలక్ష్మి ఆసుపత్రికి చేరుకుని ఆ మహిళది దేవిపట్నం మండలం సీతారాం గ్రామానికి చెందిన మహిళగా గుర్తించారు. ఈమెకు తల్లి గాని , తండ్రి గాని లేదని, అన్న మాత్రమే ఉన్నప్పటికీ పట్టించుకోవడంలేదన్నారు. ఈ మహిళాను వైద్య పరీక్షా నిమిత్తం చోడవరం ఏఎన్ఎం సిహెచ్ కు తీసుకువెళ్లగా అక్కడినుండి మతిస్థిమితం లేక బుధవారం గోకవరం చేరిందని ఆమెకోసం అప్పటినుండి వారు వెతుకుతున్నారని తెలిపారు. చోడవరం ఐసిడిఎస్ అధికారులకు ఆ మహిళతో పాటు బాబును అప్పగించామన్నారు. దేవీపట్నం హోమ్ లో జాయిన్ చేసామని ఆమె తెలిపారని, తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కర్రి సూరారెడ్డి తెలిపారు.

## సామాజిక మరుగుదొడ్లు నిర్మించండి... మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడండి

గోకవరం ప్రజా పాలన జూన్ 1: సామాజిక మరుగుదొడ్లు నిర్మించి మహిళామతల్లుల ఆత్మగౌరవాన్ని కాపాడాలని బహుజన పరిరక్షణ సమితి కార్యవర్గం సభ్యులు కోరారు. బహుజన పరిరక్షణ సమితి అధ్యక్షులు ఇజిన విజయ కిరణ్ కుమార్ గురువారం మండల కేంద్రమైన గోకవరంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఏజెన్సీ ముఖద్వారం, మండల కేంద్రమైన గోకవరంలో వారపుసంతతో పాటు వ్యాపారకేంద్రంగా పేరు పొందిన గోకవరం గ్రామానికి మైదాన ప్రాంత ప్రజలు, ఏజెన్సీ ప్రాంతం నుంచి గిరిజనులు తో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి నిత్యం రద్దీగా ఉంటుంది. గోకవరం గ్రామం వారపుసంతకి ప్రత్యేకంగా సుమారు వేలాది మంది ప్రజలు వ్యాపారకార్యకలపాలు, కొనుగోళ్ళకు వస్తారు. ప్రత్యేకించి సంత రోజున మహిళలు పెద్దఎత్తున గోకవరం గ్రామానికి వస్తారు. ప్రభుత్వ కార్యాలయాలకు కూడా మహిళల తాకిడి ఎక్కువగానే ఉంటుంది. దూర ప్రాంతాలనుంచి మండల కేంద్రానికి వచ్చిన మహిళలకు అత్యవసర పరిస్థితిలో ఉపయోగించుకోవడానికి మరుగుదొడ్లు లేక తీవ్ర అవస్థలు పడుతూ అవమాన పడుతున్నారు. అభివృద్ధి చెందుతున్న గోకవరంలో ఈ సమస్య గుర్తించినవారు, పట్టించుకున్న వారు లేకపోవడం శోచనీయం. ప్రభుత్వం అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించి మండల కేంద్రంలో ప్రజలకు ముఖ్యంగా మహిళలకు అందుబాటులో సామాజిక మరుగుదొడ్లు, సులభ్ కాంప్లెక్స్ నిర్మించి మహిళామతల్లుల గౌరవాన్ని కాపాడాలని కోరుతున్నామని బహుజన పరిరక్షణ సమితి కార్యవర్గం సభ్యులు కోరారు.

## విద్యార్థిని ఉన్నత చదువుకై దీవెన ఫౌండేషన్ చేయూత



ప్రజాపాలన ప్రతినిధి:విజయవాడ కేఎల్ రావు నగర్ కు చెందిన గొంగటి సుదర్శనరావు చెప్పులు కుడుతూ జీవనం సాగిస్తున్నారు టెన్త్ పాస్ అయిన కుమార్తె సంధ్య మంచి మార్కులతో పాస్ అవ్వడం తో ఇంటర్మీడియట్ జాయిన్ చేయుటకు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న తరుణంలో సహాయం కొరకు దీవెన ఫౌండేషన్ వారిని ఆశ్రయించగా దీవెన ఫౌండేషన్ విజయవాడ సిటీ పోలీస్ వారి తరఫున 10000/- రూపాయల ఆర్థిక సహాయం విద్యార్థిని కాలేజీ ఫీజు నిమిత్తం అందజేయడం జరిగింది గ్రూప్ సభ్యులు టూ టౌన్ ఎస్ ఐ షబ్బీర్ ఏ ఎస్ ఐ బాబాజీ కానిస్టేబుల్ గోపరాజు అందించిన వారిలో ఉన్నారు పేదవారికి ఆపదలో ఉన్నవారికి సహాయం చేస్తున్న దీవెన ఫౌండేషన్ వారికి సంధ్య ఆమె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది

## గిన్నిస్ రికార్డుల్లో శివ నారాయణ్ జ్యువెలర్స్



తిరుపతి, ప్రజా పాలన ప్రజా పాలన ప్రతినిధి: ప్రఖ్యాత ఆభరణాల సంస్థ శివ నారాయణ్ జ్యువెలర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎనిమిది గిన్నిస్ రికార్డులను సాధించడం ద్వారా అసాధారణమైన గుర్తింపు పొందింది. చరిత్రలో అటువంటి ప్రతిష్టాత్మక మైలురాయిని సాధించిన మొదటి భారతీయ ఆభరణాల వ్యాపారిగా శివ నారాయణ్ పేరు గాంచింది. ఈ మహత్తర సందర్భాన్ని స్మరించుకోవడానికి హైదరాబాద్‌లోని మంత్రముగ్ధులను చేసే తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో గొప్ప వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలీవుడ్ ఫ్యాషన్ ఐకాన్ దిశాపటాని శివ నారాయణ్ యొక్క భారీ ఆభరణాలతో అలంకరించబడి ర్యాంప్ వాక్ చేసారు. ఎంతో మంది ప్రముఖులు కార్యక్రమానికి హాజరయ్యారు. ఎక్స్పెరిమెంటల్ జోన్ రికార్డ్ బ్రేకింగ్ ఆభరణాలను ప్రదర్శించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాల అమలు: రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజా పాలన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను అర్హులైన పేదలందరికీ పారదర్శకంగా అందిస్తున్నామని ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. 28 వ డివిజన్ 204 వ వార్డు సచివాలయ పరిధిలో గురువారం డివిజన్ ఇంఛార్జి కనపర్తి కొండలరావుతో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. అధికారులు, సచివాలయ సిబ్బందితో కలిసి ముత్యాలంపాడులోని ఏఎస్ రాజు వీధి, గుట్లూరి వారి వీధి, చల్లపల్లి వారి వీధులలో ఇంటింటికీ వెళ్లారు. 120 కుటుంబాలను పలకరించి, సంక్షేమం అందుతున్నదీ లేనిదీ అడిగి తెలుసుకున్నారు. పేదరిక నిర్మూలనకై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, చేపడుతున్న కార్యక్రమాలు సత్ఫలితాలిస్తున్నాయని మల్లాది విష్ణు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలపై ఆరా తీశారు. గుట్లూరి వారి వీధిలో దెబ్బతిన్న రహదారికి ప్యాచ్ వర్కులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. ఏఎస్ రాజు వీధిలో వర్షపు నీరు నిలిచిపోకుండా ఛాంబర్లను నిర్మించాలని సూచించారు. ప్రజాదరణలో వైఎస్ జగన్ కు మరెవరూ సాటిలేరని ఇకనైనా చంద్రబాబు, నారా లోకేష్ లు బురదజల్లే విమర్శలు మానుకోవాలని హితవు పలికారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదని ధీమాను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీడీఓ జగదీశ్వరి, నాయకులు శ్రీనివాస్, రామకృష్ణ, సాంబయ్య, దుర్గాప్రసాద్, బెజ్జం రవి, శనగవరపు శ్రీనివాస్, లంకా బాబు, రాజశేఖర్, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖ-విజయవాడ-శంషాబాద్. విశాఖ-విజయవాడ-కర్నూలు మార్గాల్లో లైన్లు

కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి : దేశంలో హైస్పీడ్ రైళ్ల రంగప్రవేశానికి అనువుగా పటిష్ఠమైన ట్రాక్ లను నిర్మించడంపై కేంద్రం దృష్టి సారించింది.ఈ క్రమంలో, తెలుగు రాష్ట్రాల్లో రెండు సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్ల ఏర్పాటుకు కేంద్రం ఆసక్తి చూపుతోంది. విశాఖ-విజయవాడ-శంషాబాద్. విశాఖ-విజయవాడ-కర్నూలు మార్గాల్లో సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్ల సర్వేకు రైల్వే బోర్డు అంగీకారం తెలిపింది. ఆరు నెలల్లోగా సర్వే పూర్తి చేయాలని రైల్వే బోర్డు నిర్ణయించింది.రెండు మార్గాల్లో సూపర్ ఫాస్ట్ రైల్వే ప్రాజెక్టు ప్రవేశపెట్టేందుకు వీలుగా అవసరమైన టెక్నికల్ ఫీజబిలిటీనీ సర్వే ద్వారా నిర్ణయిస్తారు. ఈ రెండు రైల్వే లైన్ల నిడివి మొత్తం 942 కిలోమీటర్లు. ఈ మార్గాల్లో గంటకు 220 కిమీ గరిష్ఠ వేగంతో రైళ్లు ప్రయాణించేలా రైల్వే లైన్లు నిర్మించనున్నారు.ఈ రెండు సూపర్ ఫాస్ట్ రైల్వే లైన్ల సాకారం కోసం కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొంతకాలంగా చొరవ చూపిస్తున్నారు. రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి పలుమార్లు లేఖలు సమర్పించారు. ఈ నేపథ్యంలోనే కేంద్రం తాజా సర్వేకు పచ్చజెండా ఊపింది.

## ఇళ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఆర్కే...



మంగళగిరి ప్రజా పాలన ప్రతినిధి : ఉదయం 7.30 గంటల నుండి నవులూరు లేఅవుట్ నందు ఇందిరానగర్, ఎల్బీనగర్, వీవర్స్ కాలనీ, షరాఫ్ బజార్, ఇస్లాంపేట, బ్రహ్మానందపురం కు చెందిన 823 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేయడం జరిగింది.గత ఎంతో కాలంగా సొంత ఇంటి కల కోసం ఎదురు చూశామని సొంత ఇంటి కల సీఎం జగన్మోహన్ రెడ్డి , ఎమ్మెల్యే ఆర్కే దయతో తమకు సొంత ఇంటి కల నెరవేరిందని సీఎంకి ఎమ్మెల్యే కి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆర్కే తో పాటు ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, అప్కో చైర్మన్ గంజి చిరంజీవి, ఆయా వార్డుల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మంగళగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన నావల్ ఎన్ సీ సీ క్యాడెట్ల వార్షిక శిక్షణ శిబిరం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూన్ 1 : తగరపువలస: సంగివలస అన్నిట్స్ కళాశాల క్రీడా మైదానంలో గత పది రోజులుగా జరుగుతున్న 3వ ఆంధ్రా నావల్ యూనిట్ క్యాడెట్ల వార్షిక శిక్షణ శిబిరం గురువారం ముగిసింది. ఈ కార్యక్రమానికి యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ కమొడార్ ఇంగ్లేశ్వర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ వార్షిక శిక్షణ శిబిరానికి విశాఖ , అనకాపల్లి , అరకు, పార్వతీపురం, విజయనగరం , శ్రీకాకుళం జిల్లాల నుంచి 200 మంది బాలికల సహా 600 మంది క్యాడేట్లు వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు , పాఠశాల నుంచి హాజరై శిక్షణ పొందారన్నారు. ముగింపులో భాగంగా మాక్ డ్రిల్, వైపరీత్యాలు, ప్రమాదాలు , యుద్దాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సహాయక చర్యలు, షిప్ మోడలింగ్ , ప్రాక్టికల్స్, నావల్ ఓరియంటేషన్ అంశాలపై అవగాహన కల్పించారు. టగ్ ఆఫ్ వార్, పాటలు, నృత్యాలు, ఇతర సాంస్కృతిక, క్రీడా , టెక్నికల్ అంశాలపై పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అండ్ ఇట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామకృష్ణ, పీ డీ వేణుగోపాల్ , నావీ పీ ఓ బి. అప్పల రెడ్డి, ఇతరులు పాల్గొన్నారు.

## గుంటూరులో రవి నర్సింగ్ హెూమ్ నూతన నిర్మాణానికి శ్రీకారం

**కొబ్బరికాయ కొట్టి భూమి పూజ ప్రారంభించిన డా.చదలవాడ అరవింద బాబు**



గుంటూరు జిల్లా. గుంటూరు. జూన్ 1 (ప్రజా పాలన ప్రతినిధి): గుంటూరు నగరంలో రవి నర్సింగ్ హెూమ్ నూతన నిర్మాణానికి డాక్టర్ చదలవాడ రవీంద్ర శ్రీకారం చుట్టారు.గురువారం నాడు డా. చదలవాడ అరవింద బాబు,డా. రవీంద్రతో కలిసి కొబ్బరికాయ కొట్టి బిల్డింగ్ నిర్మాణానికి భూమి పూజ చేశారు.భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న డా.చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ.... చదలవాడ కుటుంబ సభ్యులను ప్రజలు ఆదరిస్తున్నారని నరసరావుపేటలో అమూల్య నర్సింగ్ హెూమ్ ను ఆదరించిన మాదిరిగానే గుంటూరులో చదలవాడ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రవి నర్సింగ్ హెూమ్ ను కూడా ఆదరించాలన్నారు.ప్రజలకు సేవ చేస్తూ మరింత ముందుకు పోయే విధంగా చదలవాడ కుటుంబాన్ని ఆశీర్వదించాలని డా.చదలవాడ అరవింద బాబు ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో డా.చదలవాడ కృష్ణ మోహన,కొల్లి బ్రహ్మయ్య,పొత్తూరి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# యువనేస్తం అసోసియేషన్ వారు పేదలు మరియు గిరిజనుల అభివృద్ధికి చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



ప్రజాపాలన శ్రీకాళహస్తి :యువ నేస్తం అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక రాజులపాళెం కాలనీ లో యువనేస్తం అసోసియేషన్ యొక్క మూడో వార్షికోత్సవం సందర్భంగా అలాగే యువ నేస్తం అసోసియేషన్ యొక్క కార్యాలయాన్ని ప్రారంభించే నిమిత్తమై ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమానికి శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ అయినటువంటి డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం గారు మరియు రేణిగుంట, ఏర్పేడు మండలాల వైస్సార్సీపీ పార్టీ నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జరిగినటువంటి కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డి గారు మాట్లాడుతూ యువ నేస్తం అసోసియేషన్ యొక్క కార్యక్రమాలు మరియు వారు చేస్తున్నటువంటి సేవల్ని ప్రశంసించడం జరిగింది. యువనేస్తం ఆధ్వర్యంలో కరోనా సమయంలో అయితేనేమి, స్త్రీలకు కుట్టు మిషన్ నేర్పించే విషయంలో అయితేనేమి, చాలామంది ఆభాగ్యులకు, యాక్సిడెంట్లో ఇబ్బందులు కలిగిన వ్యక్తులకు యువనేస్తం అసోసియేషన్ ద్వారా వారు చేసినటువంటి సేవలు అలాగే నియోజకవర్గం లో దాదాపు 15 గిరిజన కాలనీలకు సంబంధించిన విద్యార్థులకు వాలంటీర్స్ ని పెట్టి అక్కడున్న గిరిజన పిల్లలకు విద్య నేర్పించడం వంటి కార్యక్రమాలు జరగడాన్ని యువనేస్తం యొక్క సేవల్ని ఎమ్మెల్యే గారు ప్రశంసించడం జరిగింది. అలాగే యువనేస్తానికి ఎప్పుడు ఎలాంటి సహాయ సహకారాలు అవసరమైన తోడ్పాటుని అందిస్తామని ఎమ్మెల్యే గారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం గారు మాట్లాడుతూ యువనేస్తం అసోసియేషన్ ప్రారంభించినటువంటి గౌరవాధ్యక్షులు మధురాంతకం మునిశేఖర్ గారిని అలాగే యువనేస్తం అసోసియేషన్ సభ్యులందరినీ ప్రసంసించడం జరిగింది. యువనేస్తం అసోసియేషన్ లో ఇంతకుముందే భాగస్వాములైనటువంటి డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం గారు అనేక కార్యక్రమాల్లో పాల్గొనడం అలాగే సంక్రాంతి సందర్భంగా ముగ్గులు నిర్వహించడం అలాగే యువ నేస్తం ద్వారా వంపించినటువంటి ఎవరైనా పేషెంట్లకు తమ హాస్పిటల్ నందు రాయితీతో కూడిన వైద్యం అందిస్తున్నామని, ఇక ముందు కూడా యువనేస్తం అసోసియేషన్ ద్వారా వచ్చేటటువంటి పేషంట్లకి రాయితీ మీద వాళ్ళందరకి కూడా చికిత్సలు అందిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో యువనేస్తం అసోసియేషన్ అధ్యక్షులు మునిశేఖర్ మాట్లాడుతూ అసోసియేషన్ ప్రారంభం నుండి ఇప్పటివరకు విజయవంతంగా ఎన్నో కార్యక్రమాలు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి అయినటువంటి కిషోర్ రెడ్డి, మండల జడ్పిటిసి తిరుమలయ్య గారు, సీనియర్ నాయకులు, అనేక పంచాయతీల సర్పంచులు, పంచాయతీలకు సంబంధించిన కార్యదర్శులు, ఎంపీడీవో మరియు పోలీస్ శాఖ వారు, అలాగే యువనేస్తం అసోసియేషన్ కి చెందినటువంటి వాలంటీర్లు యువనేస్తం అసోసియేషన్ సభ్యులందరూ పాల్గొని పాల్గొనడం జరిగింది.

## నరసరావుపేట నియోజకవర్గం లోని రొంపిచర్ల గ్రామంలో జల్జీవన్ మిషన్ పథకానికి శ్రీకారం..

**నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**



పల్నాడు జిల్లా .నరసరావుపేట. జూన్ 1 (ప్రజా పాలన ప్రతినిధి) : నరసరావుపేట నియోజకవర్గం లోని రొంపిచర్ల గ్రామంలో జల్జీవన్ మిషన్ పథకానికి గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కృషితో గ్రామంలోని పడమటిపాలెం, శేషమ్మ చెరువు నుండి జల్జీవన్ మిషన్ పథకం కింద రొంపిచర్ల గ్రామంలోని ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా పథకానికి పలువురు పార్టీ నేతలు శ్రేయోభిలాషిలు మరియు వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రారంభించిన గౌరవ శాసనసభ్యులు డా.గోపిరెడ్డి . ఈ పథకం ద్వారా గ్రామంలో ప్రతి ఇంటింటికి మంచినీటి కుళాయిలు కింద కాలువ నుండి ఎస్.ఎస్ పైప్ లైన్లు మరియు ఎస్.ఎస్ ట్యాంక్, మైక్రో ఫిల్టర్లు పలు నిర్మాణం పనులను కింద 4.30 కోట్లు గ్రామంలో పైపులైన్లు నిర్మాణం కొరకు 3.68 కోట్ల మొత్తం ఈ పథకం కింద సుమారు 7.98 కోట్లతో ఈ పథకాన్ని శ్రీకారం చేపట్టారు అనంతరం రొంపిచర్ల గ్రామంలోని టీ.టీ.డీ కళ్యాణ మండపం కార్యక్రమాన్ని వివిధ గ్రామాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల కార్పొరేషన్ చైర్మన్ లు, డైరెక్టర్లు, ఎంపీపీ, జడ్పిటిసి, మండలం లోని వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, వార్డ్ ఇంచార్జిలు మరియు మండల కన్వీనర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలం నాయకులు, కార్యకర్తలు, మహిళ అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## నాయకుల అండదండలతో ఇసుక వ్యాపారం మమ్మల్ని ఆపేది ఎవరు..?



బాపట్ల జిల్లా ప్రజా పాలన జూన్ 1: కర్లపాలెం మండలం పేరలిపాడు గ్రామ పరిధిలోని మట్టిని అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్లను ఆపి అధికారులకు పిర్యాదు చేసిన మండల అధ్యక్షులు యారం వనజ. ఐతే ఇప్పటికీ అధికారులెవ్వరూ స్పందించలేదని, ఈ విషయం ఇంతటితో వదిలేదిలేదని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంనేవరకు పోరాడుతానని ఎంపీపీ యారం వనజ అన్నారు. కర్లపాలెం మండలంలో ఆనాధికారంగా, అధికారుల అండదండలతో తోలుతున్నారు మమ్మల్ని ఆపేదెవరు ఏ అధికారైన మమ్మల్ని ఆపే ధైర్యం లేదు అంటూ సమాధానం చెబుతున్న ఇసుక వ్యాపారులు అధికారులందరూ అందవలసిన వన్నీ ఇస్తున్నాం ఇంక కర్లపాలెం మండలంలో మమ్మల్ని ఆపేది ఎవరు ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాక్టర్ లను సీజ్ చెయ్యాలని, అక్రమ ఇసుక రవాణాను ఆపాలని ఆమె అన్నారు కోరుచున్నారు.


## కౌలు రైతు కార్డులపై అవగాహన

దాచేపల్లి ప్రజాపాలన న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం వైయస్సార్ రైతు భరోసా డబ్బులను విడుదల చేయడం జరిగింది.రైతులందరి ఖాతాలలో రైతు భరోసా అమౌంట్ జమ అవుతున్నవి అని మండల వ్యవసాయ అధికారి డి పాప కుమారి తెలియజేశారు.అదేవిధంగా మండలంలోని తాసిల్దార్ ఆఫీస్ లో VROలకు మరియు VAA/ VHAలకు కౌలు రైతు కార్డుల మీద మీటింగ్ కండక్ట్ చేయడం జరిగింది. కౌలుకు పొలం సాగు చేసే ప్రతి ఒక్కరు కౌలు రైతు కార్డు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దారు, మండల వ్యవసాయ అధికారి, ఎంపీపీ, జడ్పిటిసి, అన్ని గ్రామాల వీఆర్వోలు మరియు వి ఏ ఏ / వి హెచ్ ఎ లు పాల్గొన్నారు.

## ప్రజాసేవకు అభివృద్ధికి చిరునామా కన్నా లక్ష్మీనారాయణ సత్తెనపల్లి రాష్ట్రంలో టాప్ నియోజకవర్గంగా అభివృద్ధి చెందుతుంది



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: సత్తెనపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గా నియామకమైన సందర్భంగా అభినందనలు తెలిపిన మాలమహానాడు, గిరిజన నేతలు: సత్తెనపల్లి నియోజకవర్గం టిడిపి ఇంఛార్జ్ గా నియామకమైన మాజీ మంత్రివర్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నా లక్ష్మీ నారాయణ ఎస్సీ ఎస్టీ నేతలు కలిసి శాలువా పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు.టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు గారికి, రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర కన్వీనర్ టిడిపి నేత కొర్రపాటి సురేష్ మాట్లాడుతూ కన్నా లక్ష్మీ నారాయణ మంత్రిగా ఉన్న సమయంలో దళిత పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని ఆయన ప్రాతినిధ్యం వహించబోతున్న సత్తెనపల్లి నియోజకవర్గం రాష్ట్రంలో అభివృద్ధి పథంలోనే కాక ఢిల్లీ స్థాయిలో ఆ ప్రాంతం పేరుగాంచడం ఖాయమని, అసెంబ్లీలో అడుగుపెడితే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలతో పాటు అన్ని సామాజిక వర్గాలకు కూడా తోడ్పాటునందిస్తారని హర్షం వ్యక్తం చేశారు.సత్తెనపల్లిలో కన్నా గారి గెలుపు ఖాయమని రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం కూడా ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.అభినందనలు తెలిపిన వారిలో జాతీయ మాలమహానాడు గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఈమని చిట్టిబాబు, రాష్ట్ర ఎస్టీ సంఘం అధ్యక్షుడు టిడిపి నాయకులు టైగర్ ప్రసాద్ పలువురు మాలమహానాడు యువజన నాయకులున్నారు.





జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
సంపాదకీయం
శుక్రవారం 02, జూన్ 2023

# రాజకీయ క్రీడలో మణిపూర్ బలి

సంఘ్ పరివార్ ఫాసిస్టు విద్వేష విష వలయంలో చిక్కుకొని మణిపూర్ దగ్ధమవుతున్నది. ఆదివాసులపై హింస కొనసాగుతున్నది. వందలాది మంది మరణించారు. అయినా ప్రధాని మోదీ కర్ణాటక ఎన్నికలు జరిగినన్ని రోజులు మణిపూర్ మారణహోమాన్ని పట్టించుకోలేదు. ఆ తర్వాత కూడా స్పందించలేదు. విద్వేషం రెచ్చగొట్టే కేరళ స్టోరీస్ సినిమా గురించి 17 ట్వీట్లు చేసిన ప్రధానికి, విద్వేష మంటల్లో తగలబడి పోతున్న మణిపూర్ హింసను ఆపమని ఒక్క మాట చెప్పడానికి కూడా నోరు రాలేదు. అక్కడి ప్రజలు వేడుకొంటున్నా హింసను ఆపడానికి, శాంతిని నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం చొరవ చూపడం లేదు. రక్షిత అడవులు, వన్యప్రాణుల అభయారణ్యం పేరుతో గిరిజనుల భూమిని లాక్కోవడాన్ని వ్యతిరేకిస్తూ ఆదివాసీలు కాంగ్‌పోక్పి జిల్లాలో చేపట్టిన ర్యాలీలో ఘర్షణలు చెలరేగాయి. ఆ ఘటనలో ఐదుగురు గాయపడటంతో మొదట హింస చెలరేగింది. అయినా రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 11న, ఇంఫాల్‌లోని ప్రభుత్వ భూమిలో చట్ట విరుద్ధంగా నిర్మించారని మూడు చర్చిలను కూల్చివేసింది. మణిపూర్‌లో ఈనెల 4న జరిగిన హిం సాకాండలో 73 మంది మరణించా రు. మే 28న 40 మందిని పారామిలిటరీ దళాలు కాల్చేసినట్టు ముఖ్యమంత్రి బిరేన్ సింగ్ స్వయంగా ప్రకటించారు. అధికారిక లెక్కల ప్రకారమే 113 మంది మరణించారు. వందలాది మంది గాయపడ్డారు. 1809 ఇళ్లు కాలిపోయాయి. 170 చర్చిలు ధ్వంసమయ్యాయి. 46,145 మంది ఇండ్లు వదిలి పారిపోయారు. 26,358 మందిని 178 సహాయ శిబిరాలకు తరలించారు. కర్ఫ్యూ విధించడంతోపాటు కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి. 355 అధికరణ విధించారు. రాష్ట్రంలో ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. అ యినా హింస ఆగలేదు. రాష్ట్రంలో మిలిటరీని, అధికార యంత్రాంగాన్ని, వాడుకొని ఆదివాసీ గిరిజనులను అణచివేయాలని అధికార బీజేపీ ప్రభుత్వం చూస్తున్నది. ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్ రాష్ట్ర జనాభా 35 లక్షలు. ఇంఫాల్ లోయలో జీవించే మెయితీ జాతి రాష్ట్ర జనాభాలో 54 శాతం ఉంటారు. రాజకీయాలతో పాటు అన్ని రంగాల్లో వీరిదే ఆధిపత్యం. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 60 సీట్లకు గాను ఏకంగా 39 సీట్లు వీరే గెలిచారు. వీరు ప్రధానంగా హిందూ మతానుయాయులు. అలాగే ఇంఫాల్ లోయ చుట్టుపక్కల ఉన్న కొండ ప్రాంతాలలో కుకీ, నాగా, జో వంటి 31 ఆదివాసీ తెగలవారు జీవిస్తున్నారు. వీరి జనాభా 40శాతం వరకు ఉంటుంది. వీరిలో కొందరు క్రైస్తవులు. మణిపూర్ భూసంస్కరణల చట్టం ప్ర కారం మెయితీ జాతీయులు కొండ ప్రాంతాల్లో భూము లు కొనడానికి గానీ, నివాసం ఉండడానికి గాని వీల్లేదు. దీనితో ఇంఫాల్ లోయ ప్రాంతంలో మా త్రమే మెయితీలు నివసిస్తున్నారు. జనాభా ఎక్కు వ, భూభాగం తక్కువ. కుకీ, నాగ, జో వంటి ఆదివాసీ తెగలు కొండ ప్రాంతాల్లో ఉంటున్నాయి. వారి జనాభా తక్కువ, భూభాగం ఎక్కువ. ఇది ఆదివాసులకు, మెయితీలకు మధ్య ఘర్షణకు ప్రధాన కారణం. 2017 అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీజేపీ గిరిజనులకు స్వయం ప్రతిపత్తి కల్పిస్తామని హామీనిచ్చింది. దీనికోసం పోరాడుతున్న 31 గిరిజన తెగలతోపాటు కుకీ నేషనల్ ఆర్మీ, జోమీ రివ ల్యూషనరీ ఆర్మీతో కాల్పుల విరమణ ఒప్పందా న్ని కుదుర్చుకున్నది. కానీ ఆ హామీని నెరవేర్చకుండా వారిని మోసం చేసింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మెయితీల అండతో తిరిగి అధికారంలోకి వచ్చింది. 39 ఎమ్మెల్యే సీట్లు గెలిచిన మెయితీలు బీజేపీకి అండగా ఉన్నారు. దీంతో గిరిజనులతో చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందం నుంచి ఏకపక్షంగా వైదొలిగింది. మణిపూర్ హిం సా కాండకు ఇక్కడే బీజాలు పడ్డాయి. ఆదివాసీ గిరిజనులలో క్రైస్తవులు ఎక్కువగా ఉన్నందున వారికి వ్యతిరేకంగా సంఘ్ పరివార్ పెద్ద ఎత్తున విద్వేష ప్రచారం చేస్తున్నది. 1951ని ప్రాతిపదికగా తీసుకుని నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్స్ (ఎన్‌ఆర్‌సీ) నిర్వహించాలని, అడవి నుంచి ఆదివాసీలను గెంటేయాలని రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడం మొదలుపెట్టింది. క్రైస్తవంలోకి మారిన వారి రిజర్వేషన్, అటవి హక్కులు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజనుల మధ్య చి చ్చు రేపాలని చూశారు. చివరికి మెయితీలకు, గిరిజన తెగలకు ఉన్న వైరుధ్యాలకు మతం రంగు జోడించి మంటలు రాజేశారు. మణిపూర్‌లో 2023 ఫిబ్రవరి లో ఎన్నికైన బీజేపీ నేతృత్వంలోని రాష్ట్రప్రభుత్వం రిజర్వ్ ఫారెస్ట్ ప్రాం త నివాసాల నుంచి అక్రమ వలసదారుల తొలగింపు పేరుతో ఆదివాసులను అడవుల్లో నుంచి గెంటేసే ప్రయత్నాలను ప్రారంభించింది. మయన్మార్ వలసదారులు 1970 ల నుంచి మణిపూర్‌లో స్థిరపడ్డారని, అవి చట్టవిరుద్ధమైన వలసలని సంఘ్ పరివార్ ఒక ముద్రవేసింది. దాన్ని ఒక సాకుగా చూపుతూ, గిరిజనులను వారి భూ ముల నుంచి వెళ్లగొట్టాలని కోరుతున్నది. సంఘ్ ప్రభావంతో మెయితీలు అదే డిమాండ్ చేస్తున్నా రు. ఫిబ్రవరి 2023లో బీజేపీ ప్రభుత్వం ఆదివాసీలను ఆక్రమణదారులుగా ప్రకటించింది. చురచంద్‌పూర్, కాంగ్‌పోక్పి, తెంగ్ నౌపాల్ జిల్లాల్లో తొలగింపు డ్రైవ్‌ను ప్రారంభించింది. ఏప్రిల్ 2023న గౌహతి హైకోర్టు మెయితీ కమ్యూనిటీని షెడ్యూల్డ్ తెగల జాబితాలో చేర్చాలనే అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దానికి కేంద్ర గిరిజన శాఖ, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాయి. ఈ పరిణామం ఆదివాసులలో గుబులు రేపింది. మెయితీలు కొండ ప్రాంతాలలో భూమిని కొనుగోలు చేస్తారని కుకీలు భయపడ్డారు. హైకోర్టు తీర్పును నిరసిస్తూ ఆల్ ట్రైబల్ స్టూడెంట్ యూనియన్ మణిపూర్ (ఏటీఎస్‌యూ ఎం) మే 3న చురచంద్‌పూర్ జిల్లాలో 60వేల మందితో గిరిజన సంఘీభావ ర్యాలి నిర్వహిం చింది. ఈ సందర్భంగా చురచంద్‌పురా, కక్చింగ్, కాంచీపూర్, సోయిబమ్ లైకై, తెనుగోపాల్, లాం గోల్, మోరెహ్‌లలో హింసాత్మక ఘటనలు జరిగాయి. ఈ సమయంలో ఎక్కువగా ఇంఫాల్ లోయలో గిరిజనుల ఇండ్లు, ప్రార్థనా స్థలాలు (చర్చిలు) ఇతర ఆస్తులు దగ్ధం చేయబడ్డాయి. మే 3 నుంచి హింస విస్తరిస్తూ పోతున్నది. నేడు మణిపూర్ తగలబడుతున్నది. రేపు మరో రాష్ట్రం కావచ్చు, ఒక్కొ క్క రాష్ట్రాన్ని, లక్ష్యంగా చేసుకొని మతోన్మాదులు దాడి చేస్తున్నారు. మ ణిపూర్‌లో ఆదివాసీ గిరిజనులు, మైనారిటీలపై జరుగుతున్న దమనకాండను ఆపాలని, శాంతిని నెలకొల్పాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పౌరసమాజం ఒత్తిడి తీసుకురావాలి.

# ఆంక్షలే అస్త్రంగా అమెరికా !




కొట్టవద్దు తిట్టవద్దు, పొమ్మనకుండా పొగబెట్టు...ఎలా దారికి రారో చూద్దాం...అన్నట్లుగా ఆర్థిక ఆంక్షలను ఆయుధాలుగా చేసుకొని అమెరికా, పశ్చిమ దేశాలు, సామ్రాజ్యవాదులు, వాటి తొత్తులు అనేక దేశాల మీద దాడులు చేస్తున్నాయి. ఇటీవలి కాలంలో ఇవి బాగా పెరిగాయి. వాషింగ్టన్ కేంద్రంగా పని చేస్తున్న ఆర్థిక మరియు విధాన పరిశోధనా కేంద్రం (సిఇపిఆర్) "ఆర్థిక ఆంక్షల మానవీయ పర్యవసానాలు" అనే శీర్షికతో ఒక అధ్యయనాన్ని ప్రచురించింది. మానవ హక్కులు, ప్రజాస్వామ్యం వంటి పెద్ద కబుర్లు చెప్పే పశ్చిమ దేశాల దుర్మార్గాన్ని అది ఎండగట్టింది. ఆంక్షలలో రెండు రకాలు, ఐరాస విధించేవి ఒక తరగతి. ఇవి స్వంత పౌరుల పట్ల లేదా ఇతర దేశాల మీద కాలు దువ్వే పాలకులను దారికి తెచ్చేందుకు సమిష్టిగా విధించేవి. ఐరాసతో నిమిత్తం లేకుండా కర్ర ఉన్న వాడిదే గొర్రె అన్నట్లుగా తమకు లొంగని దేశాలు, సంస్థలు, వ్యక్తుల మీద ఏకపక్షంగా అమెరికా, దాని మిత్ర దేశాలు విధించేవి రెండవ కోవకు చెందినవి. కేవలం కమ్యూనిస్టులుగా ఉన్నందుకు, ప్రపంచమంతటా కమ్యూనిజాన్ని అరికట్టే మొనగాడిగా ఉన్న తమకు కూతవేటు దూరంలోనే ఒక సోషలిస్టు దేశం ఉనికి లోకి రావటాన్ని సహించలేని అహంతో అమెరికాలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటికీ అమానవీయ ఆంక్షలను క్యూబా మీద అమలు జరుపుతున్న సంగతి తెలిసిందే. 1992 నుంచీ ప్రతి ఏటా 2020లో కరోనా కారణంగా తప్ప వాటిని ఖండిస్తూ ఐరాస సాధారణ అసెంబ్లీలో తీర్మానం పెట్టటం దాన్ని అమెరికా, ఇజ్రాయెల్ వ్యతిరేకించటం, అమెరికా వత్తిడిని తట్టుకోలేక కొన్ని దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉండటం తప్ప మిగిలిన దేశాలన్నీ ఖండించినా అమెరికా ఖాతరు చేయటం లేదు. ఐరాస విధించేవి తప్ప భద్రతా మండలి అనుమతి లేని మిగిలిన ఆంక్షలన్నీ చట్టవిరుద్ధమైనవే. దేశమంటే మట్టి కాదు, మనుషులు అని చెప్పిన మహాకవి గురజాడ ప్రకారం అనేక దేశాలను అనేకంటే అక్కడి పౌరుల జీవితాలను అతలాకుతలం చేస్తున్న ఈ దుర్మార్గాలను నిరోధించే సత్తా ఐరాసకు లేదు. 1960 దశకం నాటికి ప్రపంచంలోని నాలుగు శాతం దేశాలు ఐరాస, అమెరికా, ఐరోపా సమాఖ్య ఆంక్షలకు గురికాగా ప్రస్తుతం 54 దేశాలు లేదా 27 శాతానికి చేరాయి. వీటి జిడిపి నాలుగు నుంచి 29 శాతానికి పెరిగింది. ఇది ఆందోళన కలిగించే అంశం. ఇటీవలి పరిణామాలను చూస్తే బరాక్ ఒబామా ఏలుబడిలో సంస్థలు లేదా వ్యక్తుల మీద ఏడాదికి 544 కొత్త ఆంక్షలు విధిస్తే అవి ట్రంప్ కాలంలో 975, వర్తమాన జో బైడెన్ ఇప్పటి వరకు సగటున 1,151గా ఉన్నాయి. దీర్ఘకాలంగా అమల్లో ఉన్నవాటిలో క్యూబా మీద 1960 దశకం నుంచి అమలు జరుగుతుంటే ఇరాన్ మీద 1979, ఆఫ్ఘనిస్తాన్ మీద 1999 నుంచి అమల్లో ఉన్నాయి. ఐరాస మానవ హక్కుల మండలి 2014లో ఆమోదించిన తీర్మానంలో ఏకపక్ష ఆంక్షలు పౌరుల మీద చూపుతున్న ప్రతికూల ప్రభావాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నట్లు పేర్కొన్నది. ఆ తరువాత తీవ్రత, సంఖ్య రీత్యా ఇంకా పెరిగాయి తప్ప తగ్గలేదు. ఔషధాల దగ్గర నుంచి అన్నింటి మీద అమెరికా విధించిన ఆంక్షల వలన క్యూబా అపార నష్టానికి గురైంది. ఒక దశలో వ్యవసాయ పరికరాలైన ట్రాక్టర్ల వంటి వాటికి కూడా డీజిలు, పెట్రోలు దొరక్క గుర్రాలతో సాగు చేసుకోవాల్సి వచ్చింది. క్యూబా మీద ఆంక్షల వలన తమకు జరిగిన నష్టం గురించి అమెరికా సంస్థలు కూడా గగ్గోలు పెట్టాయి. ఎవడి గోల వాడిది. క్యూబా పాలసీ ఫౌండేషన్ అనే సంస్థ 2002లో వేసిన అంచనా ప్రకారం ఏటా అమెరికా ఆర్థిక వ్యవస్థకు 360 కోట్ల డాలర్ల నష్టం జరిగింది. తరువాత అక్కడి కార్పొరేట్ల ఒత్తిడి మేరకు ఆంక్షలను సడలించటంతో 2000–2006 కాలంలో అమెరికా వార్షిక ఎగుమతులు 60 లక్షల నుంచి 35 కోట్ల డాలర్లకు పెరిగాయి. అయినప్పటికీ తమకు ఏటా 120 కోట్ల డాలర్ల మేర నష్టం జరుగుతున్నట్లు 2009లో అమెరికా ఛాంబర్ ఆఫ్ కామర్స్ పేర్కొన్నది. ప్రారంభం నుంచి తమకు 753 బి.డాలర్ల నష్టం జరిగిందని క్యూబా సర్కార్ చెప్పింది. అమెరికాకు ఏటా 484 కోట్ల డాలర్ల మేర, క్యూబాకు 68.5 కోట్ల డాలర్ల మేర నష్టం జరిగినట్లు క్యూబా పాలసీ ఫౌండేషన్ అంచనా వేసింది. భిన్నమైన అంశాల ప్రాతిపదికన చెప్పే ఈ అంచనాలు ఒకదానికి ఒకటి పొసగవు. ఉదాహరణకు 2015లో అల్ జజీరా ప్రచురించిన ఒక విశ్లేషణ ప్రకారం ఆంక్షలు ప్రారంభమైన 55 సంవత్సరాలలో క్యూబాకు 1.1 లక్షల కోట్ల నష్టం జరిగింది. ఇరాన్ మీద విధించిన ఆంక్షల కారణంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన అత్యవసర ఔషధాల జాబితాలోని 32తో సహా 73 ఔషధాలకు అక్కడ కొరత ఏర్పడింది. ఆఫ్ఘనిస్తాన్‌లో తలసరి ఆదాయం దారుణంగా తగ్గింది. 2021లో అమెరికాతో చేసుకున్న ఒప్పందం ప్రకారం తాలిబాన్లు తిరిగి అధికారంలోకి వచ్చిన తరువాత అదే అమెరికా, ఐరోపా సమాఖ్య 960 కోట్ల డాలర్ల విలువగల ఆఫ్ఘన్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నాయి. ఇది ఆ దేశ జిడిపిలో సగం. ఆంక్షల కారణంగా విదేశాల నుంచి ఏటా వచ్చే 80 కోట్ల డాలర్ల మేర నిలిచిపోయాయి. వెనెజులా మీద 2017లో విధించిన ఆంక్షల కారణంగా 2020 నాటికి దేశ దిగుమతులు 91 శాతం తగ్గాయి. దాదాపు పూర్తిగా దిగుమతుల మీదనే ఆహారం సమకూర్చుంటున్న వెనెజులా దిగుమతులు 78 శాతం పడిపోయాయి. చమురు ఎగుమతులపై ఆంక్షల కారణంగా జీవన ప్రమాణాలు తగ్గి శిశు, సాధారణ మరణాల రేటు పెరిగింది. తమ ఆంక్షల కారణంగా ఇబ్బందులు పడిన జనం ఇరాన్, వెనెజులా పాలకులపై తిరుగుబాటు చేసే విధంగా పురికొల్పటమే లక్ష్యమని అమెరికా విదేశాంగశాఖ మాజీ మంత్రి మైక్ పాంపియో గతంలో చెప్పాడు. ప్రపంచ భద్రత, ప్రజాస్వామ్యం, మానవ హక్కుల పేరుతో ఇలాంటి దుర్మార్గమైన ఎత్తుగడలను అమలు చేస్తున్నారు. ఆంక్షలు ప్రకటించిన ఏ దేశంలోనైనా జనాన్ని ఇబ్బంది పెట్టటం తప్ప వీటిని సాధించలేదు. అవి సమర్ధించే అనేక దేశాల్లో వాటి జాడే కనపడదు. సోషలిస్టు బాట నుంచి వైదొలిగేట్లుగా లేదా తనకు అనుకూలంగా మార్చుకొనేట్లు క్యూబా మీద అమలు జరుపుతున్న ఆంక్షల ప్రభావం ఏమాత్రం లేదని విలియం లియోగ్రాండే అనే విశ్లేషకుడు చెప్పాడు. ప్రాణాలైనా ఇస్తాంగానీ అమెరికాకు లొంగేది లేదన్న కమ్యూనిస్టుల ప్రత్యేకత ఇది. అన్ని దేశాల మీద ప్రకటిస్తున్న ఆంక్షల లక్ష్యం కూడా లొంగదీసుకోవటమే. అణు పరీక్షలు జరుపుతున్నదనే కారణంతో ఇరాన్ మీద భద్రతా మండలి విధించిన ఆంక్షలు కొన్ని కాగా దానితో నిమిత్తం లేకుండా అమెరికా, ఇతర దేశాలు విధించినవి మరికొన్ని. అణు కార్యమం నిలిపివేతకు అంగీకరించిన ఇరాన్‌తో దానికి ప్రతిగా స్పందించాల్సిన అమెరికా ఏకపక్షంగా ఒప్పందం నుంచి వైదొలిగింది. తమ భద్రతకు ముప్పుతెచ్చే ఎత్తుగడలో భాగంగా ఉక్రెయిన్‌ను నాటోలో చేర్చుకోవద్దన్న రష్యా వినతిని ఖాతరు చేయకుండా ముందుకు పోతుండటంతో తప్పనిసరై సైనిక చర్యకు దిగిన పుతిన్‌పై ఆంక్షలు విధించి దేశ ఆర్థిక రంగాన్ని దెబ్బతీసి జనాన్ని వీధుల్లోకి తెచ్చి పుతిన్ సర్కార్‌ను గద్దె దింపాలని అమెరికా చూసింది. వాణిజ్య పోరు పేరుతో చైనాను తన దారికి తెచ్చేందుకు అంతకు ముందే పూనుకుంది. వివిధ సందర్భాలలో మనతో సహా అనేక దేశాలను బెదిరించటం చూస్తున్నదే. ఉక్రెయిన్ మీద మిలిటరీ దాడులు జరుపుతున్నదనే కారణంతో రష్యాకు చెందిన సంస్థలు, వ్యక్తుల మీద ఆంక్షలు విధించారు. రష్యా ఐటి, ఇంజనీరింగ్ వంటి రంగాలకు అవసరమైన వస్తువులు, సేవల ఎగుమతుల మీద బ్రిటన్ నిషేధం విధించింది, 70 శాతం సెమీ కండక్టర్ల ఎగుమతులు నిలిచాయి. అమెరికా, ఇతర నాటో దేశాల చమురు, గ్యాస్ ఎగుమతుల నిషేధం, చమురు ధరలపై ఆంక్షల గురించి తెలిసిందే. దేశాల వారీ చూస్తే అమెరికా 374, కెనడా 156, బ్రిటన్ 95, ఐరోపా సమాఖ్య 44, స్విడ్జర్లాండ్ 42, ఆస్ట్రేలియా 28 చొప్పున కొత్త ఆంక్షలు విధించాయి. ఇరాన్ మీద కొత్తగా 115 ఆంక్షలు ఈ దేశాలు విధించాయి. హిరోషిమాలో ఇటీవల జరిగిన జి7 దేశాల శిఖరాగ్ర సమావేశానికి ముందు పలు ఆంక్షలకు తెరతీశారు. వాటి వివరాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది. ఇప్పటికే అమలు జరుపుతున్న ఆంక్షల వలన రష్యా ప్రభావితం అవుతున్నది. చమురును ఆరవై డాలర్లకు మించి కొనకూడదన్న ఆంక్ష వలన గానీ రాయితీ ధరలకు వివిధ దేశాలకు అమ్ముతున్న కారణం కావచ్చు. ప్రస్తుత రష్యా చమురు సగటు ధర 58.62 డాలర్లు ఉంది. ఆర్మీనియా నుంచి అది దిగుమతి చేసుకున్న ఎలక్ట్రానిక్స్ 3,700 శాతం పెరిగాయి. వివిధ దేశాల మీద 2023 ఫిబ్రవరి 22 నాటికి విధించిన ఆంక్షల సంఖ్య గురించి స్టాటిస్టా సమాచారం ఇలా (పట్టిక) ఉంది. చైనా మార్కెట్‌లో మరింతగా తన వస్తువులను అమ్ముకొనేందుకు, దిగుమతులను అడ్డుకొనేందుకు, చైనాకు అధునాత సాంకేతిక పరిజ్ఞానం అందకుండా చూసేందుకు అమెరికా ఆంక్షలను అమలు జరుపుతోంది. 2008లో రెండు కొత్త ఆంక్షలను విధించగా తరువాత 2018 నాటికి వాటిని 59కి పెంచింది. తరువాత నాలుగు సంవత్సరాలలో 29,300, 89,36 కొత్తగా విధించింది. వీటిలో ఇటీవలి కృత్రిమ మేధ, సెమీకండక్టర్ల ఎగుమతుల మీద విధించిన ఆంక్షలు తీవ్రమైనవి. తద్వారా చైనా ఆర్థిక రంగాన్ని కుదేలు కావించాలని చూస్తున్నది. 2023 తొలి మూడు మాసాలలో విధించిన ఆంక్షలను పరిగణలోకి తీసుకుంటే పశ్చిమ దేశాలు విధించిన ఆంక్షల సంఖ్య 36,500 దాటింది. తాము విధించిన వాటితో పాటు ప్రతిగా తమ మీద విధించిన ఆంక్షలతో పశ్చిమ దేశాలు కూడా కొంత మేరకు ప్రభావితం అవుతాయి. వాటి తీవ్రత పెరిగి తమ లాభాలు, అసలుకే ముప్పు వచ్చేంత వరకు కార్పొరేట్ సంస్థలు రంగంలోకి రావు. డాలరు పెత్తనం తగ్గుతుందని అనేక మంది చెబుతున్నప్పటికీ ప్రస్తుతం ఉన్న పరిస్థితి చూస్తే అది అంత తేలిక కాదని కొందరు విశ్లేషకులు చెబుతున్నారు. వివిధ దేశాల రిజర్వు బ్యాంకుల్లో డాలరు నిల్వలు 2021 డిసెంబరులో 7,085.92 బిలియన్ డాలర్లుంటే 2022 ఆగస్టులో 6,652.32 బి.డాలర్లకు మాత్రమే తగ్గాయి. ఇదే కాలంలో మొత్తం రిజర్వు బ్యాంకుల ఆస్తుల్లో చైనా యువాన్ నిల్వలు నామమాత్రం నుంచి 6.2 శాతానికి పెరిగాయి. అందువల్లనే అమెరికా నిమ్మకు నీరెత్తినట్లు ఉంది, ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నది. సామ్రాజ్యవాదులు, దానితో చేతులు కలుపుతున్న శక్తుల తీరు తెన్నులను చూస్తే తమకు లొంగని దేశాల మీద ఆంక్షలను రోజు రోజుకు పెంచటాన్ని గమనించాము. రానున్న రోజుల్లో ఇదే ధోరణి కొనసాగితే ఆయుధ యుద్ధాలకు బదులు ఆంక్షల దాడులతో జనాలకు ఇబ్బందులు మరింతగా పెరిగే అవకాశం ఉంది. ఐరాస వీటిని నిరోధించలేదని ఇప్పటికే తేలిపోయింది. అందువలన యుద్ధాలనే కాదు ఆంక్షలనూ వద్దంటూ జనం వీధుల్లోకి రావాల్సిన అవసరం ఉంది.

# చివరి నిశ్శబ్దం

నడిరేయి
తనపై చేతిని వేశాను
ఒళ్ళు చల్లబడినట్టు అనిపించింది
చేతిని గట్టిగా పట్టుకుని
పేరుతో పిలిచాను.. లేవలేదు
ఒక్కసారి నేను చల్లబడిపోయాను
సులోచనాల్ని తగిలించుకుని
లైటు వేశాను.. పడుకునే ఉంది
ఏ చిన్నపాటి కదలిక లేకుండా
తన్ని కుదుపుతూ
మాట్లాడవేమని పీల స్వరంతో వేడాను
చలనం లేదు..చచ్చేంత భయంతో
ముఖంలోకి ముఖం పెట్టాను
పెద్దబొట్టు ఒంటి ముక్కురాయి
శాంతంగా రోజులానే కనిపించింది
పలుకు లేదంతే!
హడావిడి చేయడానికి
వయసు లేదు.. అర్థం అయింది
అలాగే వద్ద కూర్చుని
తన అరచేతిని చేతుల్లోకి తీసుకుని
మౌనంగా చూస్తున్నాను
ఎండిన దుఃఖం
లోన కుండపోతగా కురుస్తోంది
ఒక్క చుక్క బయటకు రావటం లేదు
పైరును కోసిన తరువాత
ఒట్టిపోయిన పొలంలా
కోతతో మనసు మూగబోయింది
ఫోనొత్తి అందర్నీ పోగేయాలనుకున్నాను
చేయాలనిపించలా
తనతో ఇలాగే .. మౌనంగా మాట్లాడాలి
ఇంతటి ఏకాంత నిశ్శబ్దం
అందరూ వచ్చాక దక్కదు
జంట ప్రయాణం ఈ వేళతో
ఇదే ఆఖరు
రేపు భౌతికంగా తను ఉండదు
గోడకు పటమై వేలాడుతుంది
ఈ కుదుపుకు నేను
చచ్చి బతుకుతానో
బతికి చస్తానో... తెలియదు
జ్ఞాపకాలన్నింటినీ తోడుకుంటున్నాను
తను నాలో ప్రవహించిన జీవనది
వేకువా తొందరగా తెలవారకు
రేపటి తన సమాధి వద్ద
ఇంత ప్రశాంత దుఃఖాన్ని
అనుభవించలేను
ఈ రాత్రి తను ఇంకా
నాతో బతికేవుంది.

**తెలుగు వెంకటేష్**

## నరసరావుపేట పట్టణంలోని పలు నూతనంగా హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న.. నరసరావుపేట గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి



పల్నాడు జిల్లా నరసరావుపేట జూన్ 1 (ప్రజాపాలన ప్రతినిధి): నరసరావుపేట పట్టణంలోని నూతనంగా గుంటూరు రోడ్డులోని న్యూరాలజిస్ట్ డాక్టర్ సూర ప్రదీప్ కుమార్ రెడ్డి సతీమణి డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో నూతనంగా వెన్నెల చిల్డ్రన్ హాస్పిటల్ ను పలువురు పార్టీ నేతలు మరియు డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి , మహాత్మా గాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కారసాని శ్రీనివాస్ రెడ్డి ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎం రామలింగారెడ్డి , డాక్టర్ మేకల చంద్ర కిరణ్ రెడ్డి , తదితరులుతో కలిసి ప్రారంభించిన గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అనంతరం ప్రదీప్ కుమార్ రెడ్డి కి, సతీమణి డాక్టర్ ప్రత్యూష కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు అనంతరం పల్నాడు రోడ్డు లోని అనన్య హాస్పిటల్ నూతన భవనాన్ని ప్రారంభించి అనన్య హాస్పిటల్ అధినేత డాక్టర్ సింగరాజు సాయి కృష్ణ కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖ డాక్టర్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేయోభిలాషులు, వివిధ వార్డ్ ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 6న పల్నాడు జిల్లాలో జరిగే ఎమ్మార్పీఎస్ సమావేశాన్ని జయప్రదం చేయండి



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 1 (ప్రజా పాలన ప్రతినిధి): ఈనెల 6న పల్నాడు జిల్లాలో జరిగే ఎమ్మార్పీఎస్ సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ పాల్గొంటారని తెలుపుతూ ఎస్సీ వర్గీకరణ సాధించుకునే దానిలో భాగంగా మాన్యశ్రీ ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ అన్నీ జిల్లాల పర్యటనలో భాగంగా అనగా ది 06-06-2023 తేదీన పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో సమావేశని ఏర్పాటు చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. గురువారం ఎమ్మార్పీఎస్ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ జిల్లాలో ప్రతి ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు వచ్చి ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరెరు. ఈ సమావేశం యొక్క ముఖ్య ఉద్దేశం జులై 7వ తారీఖున విజయవాడలో జరగబోవు ఎమ్మార్పీఎస్ 29 వ ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయాలని అన్నీ జిల్లాలు పర్యటిస్తున్నారు. ఈ కార్యక్రమంలో లిగుండాల ఆనంద్ మాదిగ. (ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ ),కోట సుబ్బు మాదిగ. (ఎమ్మార్పీఎస్ పల్నాడు జిల్లా ఇంచార్జ్ ),గుండాల నగేష్ మాదిగ (పల్నాడు జిల్లా కో కన్వీనర్ ),గుండాల రవి కిరణ్ మాదిగ.(సోషల్ మీడియా రాష్ట్ర కోకన్వీనర్) రావినూతల కోటేశ్వరావు మాదిగ. (నరసరావుపేట నియోజకవర్గ కన్వీనర్) నందిగం సాగర్ మాదిగ,(టౌన్ కన్వీనర్), మిట్ట మహేష్ మాదిగ, (టౌన్ కోకన్వీనర్ )పాలెపోగు రాంబాబు మాదిగ, అఖిల్ మాదిగ,ఎమ్మార్పీఎస్ అభిమానులు సలీం, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహ నిషేధ చట్టంపై అవగాహన సదస్సు



కారంపూడి...జూన్01...ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం లో గురువారం బాల్య వివాహాల నివారణ చట్టం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో సిడిపిఓ మాట్లాడుతూ బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉండాలని క్షేత్రస్థాయిలో మీటింగ్ ఏర్పాటు చేసి వీటిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని అంగన్వాడి వర్కర్స్ ఏఎన్ఎం ఆశ వర్కర్లు బాల్య విహాలు జరిగేటప్పుడు సమాచారం తెలియపరచాలని అన్నారు మెడికల్ ఆఫీసర్ దుర్గారావు మాట్లాడుతూ బాల్య వివాహము చేసుకోవడం వలన కలిగే అనర్ధాలు ఆరోగ్య సమస్యలు గురించి తెలియపరిచారు తాసిల్దార్ మాట్లాడుతూ బాలల వివాహ నిరోధక చట్టం 2006 గురించి క్షుణ్ణంగా వివరించారు పంచాయతీ సెక్రటరీలు వీఆర్వోలు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అందరి క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాల చేపట్టి ప్రజలకు తెలియపరచాలని ఏ ఒక్క గ్రామంలో అయినా బాల్య వివాహం జరిగినట్లు తెలిసిన వారిపై చర్యలు తీసుకొనుటకు వెనకాడకూడదని క్షేత్రస్థాయి సిబ్బంది ఎక్కువగా బడి మానేసిన పిల్లలను గుర్తించి కౌన్సిలింగ్ చేయాలన్నారు ఈ సమావేశంలో తాసిల్దార్ శ్రీనివాస్ యాదవ్ ఎండిఓ శ్రీనివాసరెడ్డి మెడికల్ ఆఫీసర్ దుర్గారావు ఈవో పి ఆర్ డి సత్యప్రసాద్ డిప్యూటీ తాసిల్దార్ కీర్తి స్రవంతి సిడిపిఓ ఐసిడిఎస్ సూపర్వైజర్స్ అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కోనసీమ జిల్లా లోజిల్లాలో 1,61,386 రైతు కుటుంబాలకు 121.29 కోట్ల రూపాయల లబ్ధి: కలెక్టర్ హిమాన్ను శుక్లా




కొత్తపేట జూన్ 01 ప్రజాపాలన ప్రతినిధి : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాస్థాయి కార్యక్రమాన్ని రావులపాలెంలోని మల్లిడి కంకిరెడ్డి కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ - రైతు భరోసా పిఎం కిసాన్ పథకం కింద ఈ ఖరీఫ్ సీజన్ లో పంట పెట్టుబడి కి మొదటి విడత సహాయానికి సంబంధిన మెగా చెక్కును కొత్తపేట శాసనసభ్యులు జగ్గిరెడ్డి.. రాజ్యసభ సభ్యులు సుభాష్ చంద్రబోస్ , జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా ,ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, పి గన్నవరం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబులతో కలిసి లబ్ధిదారులకు అందించారు. వరుసగా ఐదవ సంవత్సరం, ఈ సంవత్సరం మొదటి విడత రైతు భరోసా-పీఎం కిసాన్ కింద ఒక్కొక్క రైతుకు 7500 రూపాయలు జమా అలాగే జిల్లాలో 1,61,386 రైతు కుటుంబాలకు 121.29 కోట్ల రూపాయల లబ్ధిచేకూరిందని కలెక్టర్ హిమాన్ను శుక్లా తెలిపారు. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు ఇన్పుట్ సబ్సిడీ కింద 5,58,900 రూపాయలు ప్రభుత్వం తరుపున చెల్లించామని ప్రభుత్వ విప్ , కొత్తపేట శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని దానిలో భాగంగానే డాక్టర్ వైయస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తుందని ప్రభుత్వ విప్ మరియు కొత్తపేట శాసనసభ్యులు జగ్గిరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం డాక్టర్ వైయస్సార్ రైతు భరోసా- పీఎం కిసాన్ పథకం ద్వారా రైతులకు ఈ ఖరీఫ్ సీజన్ లో పంట పెట్టుబడికి మొదట విడత సహాయం కింద ఒక్కొక్క రైతుకు 7500 రూపాయలు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా పత్తికొండ నుంచి బటన్ నొక్కి రైతుల ఖాతాల్లోకి జమ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కొత్తపేట శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతే రాజుగా భావించి ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులు పంట పెట్టుబడి కోసం అధిక వడ్డీకి రుణాలు తీసుకోకుండా ప్రతి సంవత్సరం ప్రభుత్వమే 13,500 పెట్టుబడి సాయం కింద అందిస్తుందని.. జిల్లాలో పూర్తిస్థాయిలో విరిగిన ధాన్యాన్ని సైతం సేకరించి 21 రోజుల్లోపు ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు సంబంధించి రైతు భరోసా పిఎం కిసాన్ కింద సొంత భూమి కలిగిన 1,56,874 రైతు కుటుంబాలకు రైతు భరోసా కింద 86.28 కోట్ల రూపాయలు పీఎం కిసాన్ కింద 31.31 కోట్ల రూపాయలు , 4,859 కౌలు రైతు కుటుంబాలకు రైతు భరోసా-పీఎం కిసాన్ కింద 3.64 కోట్ల రూపాయలు వెరసి జిల్లా అంతటా 1,61,386 రైతు కుటుంబాలకు రైతు భరోసా కింద 89.92 కోట్ల రూపాయలు, పిఎం కిసాన్ కింద 31.37 కోట్ల రూపాయలు,మొత్తం మీద 121.29 కోట్ల రూపాయలు లబ్ధి చేకూరిందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా అమలాపురం - రూ.12.25 కోట్లు, ముమ్మిడివరం-రూ.16.78కోట్లు, పి గన్నవరం -రూ.21.30కోట్లు, రాజోలు. -రూ.19.27 కోట్లు, కొత్తపేట -రూ.20.80 కోట్లు, మండపేట-రూ.16.56 కోట్లు, రామచంద్రాపురం- రూ.14.32 కోట్లు లబ్ధి చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో అమలాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ డేవిడ్ రాజు , రాష్ట్ర అగ్రి మిషన్ సభ్యులు జిన్నూరి రామారావు (బాబి), డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యులు జిన్నూరి వెంకటేశ్వరరావు,ఆర్డీవో కొత్తపేట ఎం ముక్కంటి, స్థానిక జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, అధికారులు ,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నలకి ఇన్పుట్ సబ్సిడీ చెక్కులు విడుదల



ప్రజాపాలన ప్రతినిధి కొవ్వూరు:జిల్లా వ్యాప్తంగా 1,35,867 మంది రైతు సోదరుల ఖాతాలో సాగుబడి పెట్టుబడి సహాయం కింద 2023-24 ఏడాదికి చెందిన తొలి విడత రైతు భరోసా సొమ్ము 102 కోట్లు, ఇన్పుట్ సబ్సిడీ కింద 1052 మందికి 102 లక్షలు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని జిల్లా ఇంఛార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమం, సమాచార పౌర సంబంధాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి సి హెచ్. శ్రీనివాస్ వేణుగోపాల్ కృష్ణ, హెూం మరియు ప్రకృతి విపత్తుల శాఖ మంత్రి డా తానేటి వనిత పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కర్నూలు జిల్లా పత్తికొండ నుంచి రాష్ట్ర స్థాయి రైతు భరోసా, పియం కిసాన్ యోజన పథకం నగదు బదలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక ధవళేశ్వరం లోని పునరావాస కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రులు, జిల్లా కలెక్టరు మాధవీలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీనివాస వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా సీయం జగన్మోహన్ రెడ్డి పాలనలో రైతులకు అండగా ఉంటూ వారికి ఆర్ధిక భరోసాను కల్పిస్తూ ఆదుకుంటున్నారన్నారు. అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ. 13,500/- చొప్పున అందించే క్రమంలో ప్రస్తుత 2023-24 సంవత్సరానికి తొలి విడతగా రూ.7500 లను రైతుల ఖాతాలకు రైతు భరోసా జమ చేసామన్నారు. గతంలో ప్రకృతి విపత్తులకు రైతులు నష్టపోయిన పంట పరిహారం కోసం కేంద్రానికి లేఖ వ్రాసి అరకొర నిధులు మాత్రమే ఇన్ ఫుట్ సబ్సిడీ ఇచ్చేవారని, నేడు సీయం జగన్ మోహన్ రెడ్డి పంట నష్టం జరిగిన తక్షణమే అధికారులను పంపి అక్కడకక్కడ పంట నష్టాన్ని లెక్కించి పరిహారాన్ని అదేసీజన్ లో అందిస్తున్నామన్నారు. స్వర్గీయ వైఎస్. రాజశేఖరరెడ్డి రైతులకు ఎంతో మేలుచేసారని ఆయన తనయుడుగా వారి భాటలోనే సీయం నడుస్తూ అంతకు రెండింతలు రైతులు మేలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో నేడు వ్యవసాయం పండుగగా రైతులు ఆనందంగా చేస్తున్నారని మంత్రి తెలిపారు. హెూమంత్రి డా. తానేటి వనిత మాట్లాడుతూ గత నాలుగేళ్ళుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రైతులకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ వ్యవసాయం పండుగలా చేస్తూ భరోసాను కల్పించారన్నారు. రైతులకు వ్యవసాయంలో అన్ని మెలకువలు తెలియజేసేందుకు, వారి గ్రామాల్లోనే ఆర్బీకేలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నేడు జిల్లా వ్యాప్తాంగా రైతులు భరోసా కల్పిస్తూ ఇటీవల జరిగిన పంట నష్టానికి సంబందించి ఇన్ ఫుట్ సబ్సిడీని 60 రోజుల్లోనే రైతులకు జమ చేసిన ఘనత సీయం జగనన్నకు దక్కిందన్నారు. ఇటీవల 2023 మార్చి, ఏప్రిల్, మే నెలల్లో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న వ్యవసాయ, హార్టికల్చర్ పంటలకు ఇన్పుట్ సబ్సిడీ కింద వ్యవసాయ రంగం లోని 577 మంది రైతులకు చెందిన 331.34 హెక్టర్ల పంట నష్టం కింద రూ.46.83 లక్షలు , హార్టికల్చర్ రైతాంగానికి చెందిన 475 హెక్టార్ల పంట నష్టం కింద రూ.55.37 లక్షలు నేడు నగదు బదలీ చేసామన్నారు. జిల్లా కలెక్టరు డా. మాధవీలత మాట్లాడుతూ నియోజక వర్గాల వారీగా జమ చేసిన రైతు భరోసా - పిఎం కిసాన్ యోజన ద్వారా అనపర్తి మండలం 20,792 మంది రైతుల ఖాతాలో రూ.15.59 కోట్లు, రాజానగరం పరిధిలో 30,470 మంది రైతుల ఖాతాలో రూ.22.85 కోట్లు , రాజమహేంద్ర వరం రూరల్ పరిధిలో 7,452 మంది రైతుల ఖాతాలో రూ.5.59 కోట్లు, జగ్గంపేట నియోజక వర్గం గోకవరం మండలం 10,808 మంది రైతుల ఖాతాలో రూ.8.11 కోట్లు, గోపాలపురం పరిధిలో 26,871 మంది రైతుల ఖాతాలో రూ.20.15 కోట్లు, కొవ్వూరు పరిధిలో 17,468 మంది రైతుల ఖాతాలో రూ.13.10 కోట్లు, నిడదవోలు పరిధిలో 22,006 మంది రైతుల ఖాతాలో రూ.16.50 కోట్లు జమ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు జక్కంపూడి రాజా, తలారి వెంకట్రావు, డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు,జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్ పర్సన్ బూరుగుపల్లి సుబ్బారావు, సభ్యులు కె. తేజ, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. మాధవరావు, హార్టికల్చర్ అధికారి, వి. రాధాకృష్ణ, మైక్రోఇరిగేషన్ అధికారి రామ్మోహన్ రావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మురుగునీరు/వర్షపు నీటిని శుద్ధిచేసే కర్మాగారం కోసం సేకరిస్తున్న భూమికి సంబందించి జరిగిన అవతవకలపై ఫిర్యాదు



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: "స్వంచ్ఛంద-స్వచ్ఛభారత్" అనే కార్యక్రమంలో భాగంగా ప్రతి మున్సిపాలిటీలో చేపడుతున్న మురుగునీరు/వర్షపు నీటిని శుద్ధిచేసే కర్మాగారం కోసం సేకరిస్తున్న భూమికి సంబందించి జరిగిన భారీ అవకతవకలు గురించి ఈరోజు సత్తెనపల్లి నియోజకవర్గ అఖిలపక్షం ఆధ్వర్యంలో స్థానిక తాహశీల్దార్ గారికి, రెవెన్యూ డివిజినల్ అధికారికి మరియు పల్నాడు జిల్లా కలక్టర్ గారికి పూర్తి ఆధారాలతో సహా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అఖిలపక్షం నాయకుల్లో జనసేనపార్టీ ఉమ్మడి జిల్లా ప్రధానకార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివ నియోజకవర్గ నాయకులు బొర్రా వెంకట అప్పారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దాసరి జ్ఞాన్ రాజ్ పాల్, తెలుగుదేశం పార్టీ నాయకులు దివ్వెల శ్రీనివాసరావు, జై భీం భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ విజయ్ కుమార్, సి.పి.ఎం. నాయకులు పెండ్యాల మహేష్, సి.పి.ఐ. నాయకులు యిర్మియా, బిజెపి పట్టణ అధ్యక్షులు మందడపు శ్రీనివాసరావు, బి.ఎస్.పి. నియోజకవర్గ కన్వీనర్ దేవానంద్, జనసేన కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ కుమార్ తదితరులు ఉన్నారు.

## పేదల సొంతింటి కలను సాకారం చేయడమే జగన్ లక్ష్యం: రాష్ట్ర ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జూన్ 1 ప్రజా పాలన ప్రతినిధి: నవాబు పేట గ్రామం జగనన్న కాలనీ నందు నిర్మాణాలలో ఉ న్న గృహాలను ప్రభుత్వవిప్,శాసనసభ్యులు సామినేని ఉదయభాను పరిశీలించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా జగనన్న కా లనీ నందు ఇళ్ల నిర్మానాలు శరవేగంగా జరుగుతు న్నాయని గతంలో ఒకే చోట 50 నుండి 100 ఇల్లు మాత్రమే ఉండేవి అన్నారు,నేడు జగనన్న పాలనలో ఒకే చోట సామూహికంగా వేలాది ఇల్లు నిర్మాణం జ రగడంతో వీటిని ఊర్లు అనడం సమంజసంగా ఉం టుందని అన్నారు. జగనన్న కాలనీ నందు అన్నిచోట్ల త్రాగునీరు, విద్యుత్తు,రోడ్లు,డ్రైన్లు తదితర మౌలిక వ సతులు యుద్ధ ప్రాతిపదికన శరవేగంగా జరుగుతు న్నాయని తెలిపారు. ఇల్లు లేని ప్రతి ఒక్కరు కూడా ద గ్గరలో ఉన్న సచివాలయం నందు దరఖాస్తు చేసుకో వాలని తద్వారా వారికి స్థలాన్ని కేటాయించి ఇల్లు ని ర్మించుకునేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గింజుపల్లి శ్రీనివాసరావు, వార్డు మెంబర్ పుప్పాలశ్యామల,గింజుపల్లిమ ధు,భా వన బాలరాజు,కట్ట శివకృష్ణ,పుప్పాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి యువత ఆధ్వర్యంలో వృద్ధాశ్రమానికి సిమెంట్ బస్తాలు వితరణ



పల్నాడు జిల్లా. నరసరావుపేట .జూన్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) నకరికల్లు: సేవకు ప్రతి రూపంగా నకరికల్లు చెందిన స్వచ్ఛంధ సంస్థ నేటి యువత గ్రూప్ సభ్యులు చేస్తున్న సేవలు అనన్యం... నిరూపమానం. నిరంతరం ఆ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా పిడుగురాళ్ల పట్టణంలోని లెనిన్ నగర్ సాయి మదర్ థెరీసా అనాథ వృద్ధాశ్రమం కట్టుబడికి సిమెంట్ బస్తాలు వితరణ చేసి తమ దాతృత్వం చాటారు. సదరు వృద్ధాశ్రమం ఇప్పటివరకు రేకుల షెడ్డు లో నిర్వహిస్తుండగా వర్షాలకు, ఎండలకు ఇబ్బంది తలెత్తడంతో ఆశ్రమ నిర్వాహకురాలు నేటి యువత గ్రూప్ చైర్మన్ షేక్ మాదల నాగూరు ను సంప్రదించగా ఆయన గ్రూప్ సభ్యుల అభిప్రాయాలను తీసుకొని వారి సహాయ సహకారాలతో ఆశ్రమం నిర్మాణానికి తమ వంతుగా 20 సిమెంట్ బస్తాలను గురువారం అందజేయడం జరిగినదని నేటి యువత గ్రూప్ చైర్మన్ నాగూర్ తెలిపారు. కమిటీ సభ్యులతో సిమెంట్ బస్తాలను అందజేసినట్లు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జవ్వాజి సుబ్బయ్య, అల్లాభక్షు. యామర్తి రాము. చట్టు బుజ్జి. ఆశ్రమం ఫౌండర్ అండ్ చైర్మన్. జమిలా తదితరులు పాల్గొన్నారు.

## హత్య ఘటనలో నిందితుడు అరెస్ట్




నూజివీడు, జూన్ 01, ప్రజాపాలన ప్రతినిధి: నూజివీడు పట్టణం డాక్టర్ ఎంఆర్ అప్పారావు కాలనీలో సహజీవనం చేస్తూ ఇటీవల పిడపర్తి హైమావతి (25)ని అనుమానంతో గరికే కోటయ్య కర్రలతో దాడి చేసి హత్య చేసినట్లు డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్ తెలిపారు. నూజివీడు పట్టణ పోలీస్ స్టేషన్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి ఈ అశోక్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ ఈ హత్య సంఘటనలో నిందితుడిని అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరుస్తున్నట్లు స్పష్టం చేశారు. సక్రమంగా సాగే జీవితాన్ని వ్యసనాలు, ఆవేశ పూరిత నిర్ణయాలతో సర్వ నాశనం చేసుకోవడం నేటి సమాజంలో కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మధ్యనే డాక్టర్ ఎమ్మార్ అప్పారావు కాలనీలో రాత్రి వేళ ఓ ప్రత్యేక సమావేశం నిర్వహించి పీస్ కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ప్రజలంతా శాంత స్వభావంతో, సోదర భావంతో జీవించాలని కోరుకుంటామన్నారు. క్రమశిక్షణలేని జీవితం, ఆవేశం తోడైతే అనర్థాలు మిగులుతాయని హెచ్చరించారు. క్రమశిక్షణతో మంచి పౌరులుగా జీవించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చెలరేగిన, అసాంఘిక శక్తులు విజృంభించిన, పెచ్చు మీరిన ఆకతాయి చేష్టలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని డయల్ 100 , పోలీస్ స్టేషన్ కు అందించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం వివి ఎస్ ఎన్ మూర్తి, పట్టణ ఎస్ఐ శివ నారాయణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## విత్తనాల షాపులపై విజిలెన్స్ దాడులు

నూజివీడు, జూన్ 01, ప్రజాపాలన ప్రతినిధి: విత్తనాల షాపులపై విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్, మండల వ్యవసాయ అధికారులు సంయుక్తంగా విస్తృత దాడులు నిర్వహించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిచాలనే



ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ జనరల్ డా.రవి శంకర్ అయ్యనార్ సూచనల మేరకు ఏలూరు రీజనల్ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారి కరణం కుమార్ ఆదేశాలతో బుధవారం ఏలూరు జిల్లాలోని జంగారెడ్డిగూడెం, నూజివీడు, చింతలపూడి మండలాలలో విత్తనాల షాపులపై జరిపిన విస్తృత దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో జంగారెడ్డిగూడెంలో శ్రీ దేవి ఆగ్రో ఏజెన్సీ విత్తనాల షాపును తనిఖీ చేయగా పుస్తక నిల్వలకు, గోడౌన్ నిల్వలకు వ్యత్యాసం ఉన్నట్టుగా గుర్తించి అ షాపులో నిల్వ ఉన్న కాయగూరలు, అపరాలు విత్తనాలు 3.71 క్వింటాలు విలువ రూ. 1,18,740 లును సీజ్ చేసి కేసు నమోదు చేశారు. అదేవిధంగా నూజివీడులోని అన్నదాత సీడ్స్ విత్తనాల షాపును తనిఖీ చేయగా పుస్తక నిల్వలకు, గోడౌన్ నిల్వలకు వ్యత్యాసం ఉన్నట్టుగా గుర్తించి అ షాపులో నిల్వ ఉన్న కాయగూరలు, మొక్కజొన్న విత్తనాలు 10.16 క్వింటాలు విలువ రూ. 5,86,925 లును సీజ్ చేసి ప్రకారం కేసు నమోదు చేసినారు. ఈదాడులలో విజిలెన్స్ అధికారులు డిఎస్పి ఎస్.వెంకటేశ్వర రావు, డిఈఈ పి శ్రీనివాసన్, ఏఈ టి శ్రీనివాసరావు, ఏఓ పి సురేష్, ఏజి పి.శ్రీధర్, ఎస్ఐ లు కే.నాగరాజు, సిహెచ్.రంజిత్ కుమార్,నూజివీడు వ్యవసాయాధికారిణి ఏ చాముండేశ్వరి, సంబంధిత మండల వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొవ్వలి ఆధ్వర్యంలో ఉచిత ఆక్యుపంక్చర్ శిబిరం




నరసాపురం, జూన్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) : కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో పట్టణంలోని ఏడవ వార్డులో ఆయన నివాసం వద్ద ఈనెల మూడవ తేదీ శనివారం ఉచిత ఆక్యు పంక్చర్ వైద్య శిబిరం నిర్వహించనున్నామని కొవ్వలి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రతి నెల మొదటి శనివారం ఈ ఉచిత ఆక్యుపంచర్ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తల, మెడ, మడమ, మోకాళ్ళు తదితర దీర్ఘకాలిక నొప్పులు, వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రముఖ ఆక్యుపంక్చర్ వైద్యులు, కొవ్వలి ఫౌండేషన్ నిర్వాహకులు కొండా శ్రీధర్ ఉచితంగా ఆక్యుపంక్చర్ వైద్యం ద్వారా ఉపశమనం కల్పిస్తున్నారని నరసాపురం పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొవ్వలి రామ్మోహన్ నాయుడు కోరారు. మరిన్ని వివరాలకు తమ ఫోన్ నెంబర్ 9849304430 సంప్రదించాలని సూచించారు.

## గడపగడపకు -మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు జూన్ 1 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని జయంతి గ్రామంలో గడపగడపకు– మన ప్ర భుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారంశాసనస భ్యులు మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి గడప కు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నా రుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మా టే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రె డ్డి సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. నాలు గేళ్లలో ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన 98.5% హామీ లను నెరవేర్చడం ద్వారా వైయస్ జగన్ ప్రజల వి శ్వా సాన్ని చూరగొన్నారని, పేదరికం నుంచి కుటుంబా ల ను పైకి తీసుకురావడం లక్ష్యంగా మేనిఫెస్టోలో చెప్ప ని అంశాలను కూడా పథకాల రూపంలో అమలు చే శారన్నారు.ఎప్పటికప్పుడు ప్రజలను ఆకర్షించడానికి చంద్రబాబు నాయుడు జిమ్మికులు చేస్తారని, మాయ ల బాబు మాటలను నమ్మి మరోసారి ప్రజలు మోస పోవడానికి సిద్ధంగా లేరన్నారు. వైయస్ జగన్ కు గ తంలో వచ్చిన 151 కంటే ఎక్కువ సీట్లలో గెలిపించి ప్రజలు ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు ఈ కా ర్యక్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మీ ముత్తారెడ్డి, మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, జడ్పిటిసి అమర్ల పూ డి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బే గం, గ్రామ సర్పంచ్ మారపాక మహాలక్ష్మి, ఉపసర్పం చ్ ఇప్పల సుబ్బమ్మ, ఎంపీటీసీ ఇప్పల సత్యనారా యణ రెడ్డి, పిఏసిఏస్ చైర్మన్ జంగా కోటిరెడ్డి, ఇప్పల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## తెలుగుదేశం పార్టీ నాయకులు కన్నా లక్ష్మీనారాయణ పర్యటన



సత్తెనపల్లి ప్రజాపాలన ప్రతినిధి :పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గం ముప్పాళ్ల మండలం దమ్మాలపాడు గ్రామంలోని "శ్రీ లలితాంబ పరమేశ్వరి" దేవాలయంలో "ధ్వజస్తంభం" మరియు "శ్రీ విఘ్నేశ్వర స్వామి" "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి" వార్ల పున ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారురాజుపాలెం మండలం పెద నెమలిపురి గ్రామంలో "శ్రీ మదేల స్వామి" "శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల" "శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వార్ల విగ్రహల ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొన్నారుపెద నెమలిపురి గ్రామంలో మాజీ మంత్రివర్యులు చ శ్రీ కోడెల శివప్రసాద్ విగ్రహానికి నివాళులర్పించారురాజుపాలెం మండలం బలిజేపల్లి, మరియు ఉప్పలపాడు గ్రామాలలో ఇటీవల జరిగిన మహానాడులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రివర్యులు చశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రైతులకు, మహిళలకు , యువకులకు మద్దతుగా మేనిఫెస్టోను విడుదల చేసిన సందర్భంగా వారి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ చ శ్రీ కన్నా లక్ష్మీనారాయణ ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు మరియు రాజుపాలెం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ పూజల వెంకట కోటయ్య గారు ,సత్తెనపల్లి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ముక్కుపాటి రామచంద్రయ్య గారు , రాజుపాలెం మాజీ %వీరా% నర్రా బాబురావు గారు,రాజుపాలెం మండల అధ్యక్షులు పెద్దిరాజు గారు ,అంచుల నరసింహారావు గారు , ఉప్పలపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు దుడ్డు అప్పారావు గారు,బలిజేపల్లి సీతారామయ్య గారు , బట్టు హనుమయ్య గారు ,కోయ లక్ష్మయ్య, కోమటినేని శ్రీనివాస్ గారు , ముక్కపాడు గ్రామ సర్పంచ్ కనడం శ్రీనివాసరావు గారు గ్రామ పెద్దలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విక్టరీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ విద్యార్థుల ప్రతిభ




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూన్ 1:మే నెల 26 27 28 తేదీలలో స్వర్ణ భారతి ఇండోర్ స్టేడియంలో జరిగినటువంటి ఇండో నేపాల్ ఓపెన్ కరాటే ఇంటర్నేషనల్ ఛాంపియన్షిప్ విక్టరీ షోటో కన్ కరాటి అసోసియేషన్ లో టి.సాయికుమార్ గారు ఆధ్వర్యంలో శిక్షణపొందినటువంటి కుప్పా రేవంత్ కుమార్ ఆనందపురం గ్రామం చెందిన ఆరు సంవత్సరాల లోపు ఏజ్ గ్రూపులో కత విభాగంలో బ్రౌన్జ్ మెడల్ గెలవడం జరిగింది మరియు కుమితి విభాగంలో సిల్వర్ మెడల్ గెలవడం జరిగింది దీనికి విక్టరీ సూటొకన్ కరాటే అసోసియేషన్ ఇండియా ఫౌండర్ అయినటువంటి రంగు మల్లికార్జున గౌడ్ గారు గెలుపొందిన విద్యార్థిని అభినందించి ఈ యొక్క మెడల్స్ ను బహుకరించడం జరిగింది ఫ్యూచర్లో అత్యున్నతమైన స్థానంలో ఇండియా తరుపున ఉండాలని కుప్పా రేవంత్ కుమార్ ని ఆశీర్వదించడం జరిగింది అదేవిధంగా విక్టరీ షోటోకాన్ కరాటి అసోసియేషన్ టి సాయికుమార్ గారి ఆధ్వర్యంలో 14 మంది విద్యార్థులు పాల్గొనగా రెండు విభాగాల్లో కలిపి గోల్డ్ మెడల్ సిల్వర్ మెడల్ బ్రౌన్జ్ మెడల్ మొత్తముగా 26మెడల్స్ సాధించడం జరిగింది విక్టరీ షోటోకాన్ కరాటి అసోసియేషన్ విద్యార్థుల ప్రతిభ.

## జై భీమ్ భారత్ పార్టీ పల్నాడు, గుంటూరు జిల్లాల సమన్వయకర్త గా డాక్టర్ గోదా జాన్ పాల్



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూన్ 1 (ప్రజాపాలన ప్రతినిధి)జై భీమ్ భారత్ పార్టీ పల్నాడు,గుంటూరు జిల్లాల సమన్వయర్త గా డా గోదా జాన్ పాల్విజయవాడ పట్టణం లోని హోటల్ ఐలాపురం వద్ద గల లిజై భీమ్ భారత్ పార్టీ రాష్ట్ర కార్యాలయం లో అధినేత జడ శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా నిన్న జరిగిన అభ్యర్థుల సమావేశం లో నిర్ణయించారు. నరసరావుపేట అసెంబ్లీ అభ్యర్థి గా ఇప్పటికే వున్న గోదా జాన్ పాల్ కి పల్నాడు మరియు గుంటూరు జిల్లాల సమన్వయకర్త గా నియామక పత్రం ను అందచేయటం జరిగింది. ఈ సందర్భంగా గా డా గోదా జాన్ పాల్ మాట్లాడుతూ లిజై భీమ్ భారత్ పార్టీ నీ పల్నాడు,గుంటూరు జిల్లాలో బలోపేతం చేసే దిశగా రాబోయే ఎన్నికల్లో ప్రతి నియోజక వర్గంలో ప్రధాన పార్టీలకు ధీటుగా జై భీమ్ భారత్ పార్టీ అభ్యర్థులు వుండేలా అభ్యర్థిని ఎంపిక చేస్తానని ,ప్రజా సేవకై పని చేసే వ్యక్తులు ను మాత్రమే త్వరలో పల్నాడు,గుంటూరు జిల్లాలో ఎంపిక చేయనున్నా మని అన్నారు. మన ఓటు – మన పాలన తో ప్రతి పేదవాడి గడప గడపకు కు ఈ అగ్రవర్ణ రాజకీయ పార్టీల ప్రజా వ్యతిరేఖ విధానాలను తీసుకెళతామని వచ్చే ఎన్నికల్లో ప్రతి నియోజక వర్గంలో మా పార్టీ తరుపున బలమైన అభ్యర్థులు పోటీలో దించుతామని రాజకీయాలలోకి యువతి యువకులు వస్తే ఈదేశ రాజకీయాలను మార్చవచ్చు అని చెప్పిన అంబేద్కర్ ఆలోచనతో యువతి యువకులకు పార్టీలో అవకాశం ఇచ్చేలా ముందుకెళ్తామని , నన్ను నమ్మి ఇంత బాధ్యత నాకు అప్పజెప్పిన అధినేత జడ శ్రవణ్ కుమార్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా శక్తి వంచన లేకుండా పని చేస్తానని ఆయనకు కృతజ్ఞతలు తెలియచేశారు.

## శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి గుడి ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమం



ముప్పాళ్ళ ప్రజాపాలన ప్రతినిధి: దమ్మాలపాడుగ్రామంలో శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారి గుడి ధ్వజ స్తంభం మరియు వివిధ దేవతల విగ్రహాల ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి మండలఅధ్యక్షుడు సిరిగిరి పవన్ కుమార్ ఆహ్వానంమేరకు గ్రామస్తుల మరియు జనసైనికుల ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా సత్తెనపల్లిజనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు శ్రీబొర్రా వెంకట అప్పారావు కార్యక్రమంలో పాల్గొనడంజరిగింది. ఆలయ పూజారులు ప్రత్యేకపూజ నిర్వహించిబొర్రా వెంకట అప్పారావు ఆశీర్వదించడంజరిగినది అనంతరం ఆలయ కమిటి సభ్యులు అప్పారావు ని సన్ శాలువాతో సత్కరించడం జరిగింది ఆలయ అభివృద్ధికి 25002రూపాయలుబివిరాళంగా గుడి ధర్మకర్తసిరిగిరి రాజు మరియుసిరిగిరి పవన్ కుమార్ కి అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దమ్మాలపాడు గ్రామ ప్రెసిడెంట్ కుమ్మరి ఏడుకొండలు కామర్తి వెంకటేశ్వర్లు (బుజ్జి) మండల ప్రధాన కార్యదర్శిబీ నల్లపనేని రత్తయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టిసాంబశివరావు రూరల్ మండలఅధ్యక్షుడు నాదెండ్ల నాగేశ్వర ఏడో వార్డు కౌన్సిలర్ సుమన్ బత్తుల కేశవ సిరిగిరి రాజు సిరిగిరి ప్రసాద్ ఆది నాగరాజు కుమ్మరి నాగరాజు సిరిగిరి సూర్యనారాయణ పాతూరి పెద్ద వెంకటరావు గంధం శివయ్య కుమ్మరి గంగయ్య రుద్రజడ బుల్లబ్బాయి కుమ్మరి బుల్లయ్య మైనార్టీ నాయకులు జాన్ ఫిరా లిచిలకా సత్యం జనసేన పార్టీ నాయకులు గ్రామ జనసేన సైనికులు కార్యక్రమంలోలి పాల్గొనడం జరిగింది.

## శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



రాజుపాలెం ప్రజాపాలన : రాజుపాలెం మండలం పెద నెమలిపూరి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నసత్తెనపల్లి నియోజకవర్గం నాయకులు శ్రీ బొర్రా వెంకట అప్పారావు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొమ్మిశెట్టి వెంకట సాంబశివరావు గారు, మండల అధ్యక్షులు,తోట నరసయ్య గారు,తడువాయ్ లక్ష్మీ, నాదేండ్ల నాగేశ్వరరావు, సిరిగిరి పవన్, ఏడో వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ గారు, గుమ్మడి ఏడుకొండలు , గుమ్మడి అనిల్ , యారగుండ సతీష్, గుమ్మడి వాసు,బట్టగిరి శ్రీనివాసు, గుమ్మడి నారాయణ,మైనారిటీ నాయకులు జాన్ పీరా, వీర మహిళ పుష్ప నామాల, మరియు పెద నెమలిపురి గ్రామ జనసైనికులు పాల్గొనడం జరిగినది.

## 332 రోజులుగా కొనసాగుతున్న అన్నా క్యాంటీన్



జగ్గయ్యపేట జూన్ 1 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లో గత మూడు వందల ముప్పై రెండు రోజులుగా మాజీ శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో మరి కొంతమంది తెలుగుదేశం పార్టీ నా యకుల సహకారంతో పేదలకు ఆహారాన్ని అందించే అన్న క్యాంటీన్ ను కొనసాగిస్తూ వస్తున్నారు. అదే క్ర మంలో గురువారం రోజు కూడా అన్న క్యాంటీన్ కొన సాగించి 711 మంది భోజనం అందించారుగురువారం శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారుఈ అన్నదాన కార్య క్రమాన్ని మైనేని రాధాకృష్ణ, పద్మనాభుని కుటుంబ రావుల ఆధ్వర్యంలో ప్రారంభించారుఈ కార్యక్రమం లో షేక్ అక్బర్,ప్రసాదపు మురళి,సురా సతీష్,మానీ కొండ శ్రీనివాసరావు,పొట్టబత్తిని రాము,ప్రసాద్, ఆరేప ల్లి సత్యనారాయణ,కుంభ కోటి సర్వేపల్లి శ్రీనివాసు ,వే ట వెంకయ్య,మెకానిక్ సత్య తదితరులుపాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ జూన్ 1 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణ శి వారు అనాసాగరం లో గురువారం నాడు పొన్నపాల లిఖిత్ వివాహ వేడుకకు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య హాజరైనారు. ఆమెతోబాటు స్థానిక తెదేపా నేతలు వారి కుటుంబ సభ్యులతో కలిసి నూ తన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియజేశారు.

## 25వ రోజుకు చేరుకున్న వేసవి శిక్షణ తరగతులు



నరసాపురం, జూన్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) :పట్టణంలోని ప్రథమ శ్రేణి శాఖ గ్రంధాలయంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి విజ్ఞాన శిబిరం తరగతులు 25 వ రోజుకు చేరుకున్నాయి. దీనిలో భాగంగా గురువారం వేసవిజ్ఞాన శిక్షణా తరగతులకు హాజరైన విద్యార్థిని విద్యార్థులచే పుస్తక పఠనం, పత్రికా పఠనము, పుస్తక సమీక్ష నిర్వహించారు. అనంతరం ఎక్స్ మిలటరీ సర్వీస్ మెన్ సలాది రామారావు పిల్లలకు సోషల్ సబ్జెక్ట్ చరిత్ర ,జీకే క్లాసులు నిర్వహించారు. ఉ పాధ్యాయులు సిహెచ్ శ్రీనివాస్ ఇంగ్లీష్ గ్రామరులో శిక్షణ ఇవ్వగా చిత్రకారుడు తోట శ్రీనివాస్ చిత్రలేఖనంలో తోట శ్రీనివాస్, మాథ్స్, క్యారమ్స్ ,చెస్, కథలు అభినయ గేయాలలో జీవన్ కుమార్ శిక్షణ ఇచ్చారు. డాన్స్ మాస్టర్ ఎన్ విక్టర్ రాజు డాన్స్ లో శిక్షణ తర్వాత నిర్వహించారు. లైబ్రేరియన్ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సూర్యం బాబు, సుదీర్ మోహన్, సమర్పణరావు, ప్రిన్స్ ప్రవీణ్, కెవి రావు, హెచ్ఎం, హారిక, సూర్యనారాయణ విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే మహిళా సాధికారత



మొగల్తూరు, జూన్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) :తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టోలో ప్రకటించిన మహాశక్తి పథకంతో రాష్ట్రంలో మహిళా సాధికారత సాధ్యం కానుందని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. గురువారం మొగల్తూరు మండలం మొగల్తూరులో మాజీ జెడ్పిటిసి గుబ్బల నాగరాజు అధ్యక్షతన జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో తెలుగు మహిళలు మాజీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజ్య లక్ష్మి మాట్లాడుతూ ఎన్టీఆర్ శతజయంతి నాడు మహానాడులో చంద్రబాబు విడుదల చేసిన మినీ మానిపెస్టోలో ఉన్న ఆరు హామీలలో మొదటిదయిన మహాశక్తి పథకంపై మాట్లాడుతూ ఈ పథకం ద్వారా మహిళా సాధికారత సాధ్యమవుతుందని అన్నారు. 2024 లో చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేస్తేనే ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకాలు మహిళలకు వరాలుగా వస్తాయని అన్నారు. వైయస్ జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను తుంగలో తొక్కి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో ముంచాడని అన్నారు. మహాశక్తి పథకం ద్వారా మహిళలకు భరోసా వస్తుందని చంద్రన్న ఆడపడుచులకు ఇచ్చేకానుకని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరసాపురం నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తిరుమాని శశిదేవి, కార్యదర్శి పాలా దుర్గాభవాని, మాజీ ఎంపీటీసీ చెల్లుబోయిన కనకదుర్గ, బోరా చిన్నాయమ్మ, దేవి, మహిళా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## యువ నేస్తం అసోసియేషన్ మూడో వార్షికోత్సవం



ఏర్పేడు ప్రజాపాల ప్రతినిధి. యువ నేస్తం అసోసియేషన్ మూడో వార్షికోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం వీరిద్దరూ ఈ వార్షికోత్సవానికి హాజరై యువ నేస్తం అసోసియేషన్ ఎస్టీల యొక్క అవునత్యానికి తోడ్పడుతుందని, ఎస్టీల యొక్క విద్యాభివృద్ధికి మరియు వారికి ఎలాంటి సహాయ సహకారాలు అందిస్తుంది. యువ నేస్తం అసోసియేషన్ చైర్మన్ మునిశేఖర్, మరియు వారి బృందం ఎల్లవేళలా ఎస్టీల యొక్క అభివృద్ధికి సహాయపడుతుందని ఎమ్మెల్యే కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ ఎస్టీలే వారి యొక్క సేవ భావంతో, వారికి విద్యా విద్యా వైద్యము మరియు ఎలాంటి ప్రమాదాలకు గురైన కూడా యువ నేస్తం అసోసియేషన్ సేవలు చాలా బాగుందని సిపాయి సుబ్రహ్మణ్యం కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తిరుమలయ్య, బత్తి శెట్టి, తోకల రవిచంద్ర, రమణ యాదవ్, ఎంపీపీ గీత, చలపతి, ప్రకాష్ యాదవ్ మొదలగువారు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కాపాడటంలో మహిళ బాధ్యత అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళ ఐక్యవేదిక గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన కౌంటర్ సమావేశంలో రాజ్యాంగం కాపాడటంలో మహిళ బాధ్యత అంశం పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలోఎస్సీ ఎస్టీ బీసీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు . పట్నం రాజేశ్వరి మరియు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి స్టేట్ కోఆర్డినేటర్ నమి అప్పారావు యాదవ్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాజ్యాంగం రాజ్యాంగాన్ని కాపాడుకోవడంలో మహిళల బాధ్యత అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ కుల సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది ప్రస్తుత పరిస్థితుల్లో రాజ్యాంగం ప్రమాదంలో ఉంది అనడానికి నిదర్శనం రేవు ప్రారంభోత్సవం చేసేటువంటి పార్లమెంటు భవనానికి రాష్ట్రపతి గారిని ఆహ్వానించకుండా ఆమెను ప్రారంభోత్సవానికి ఆహ్వానించ కుండా ఆమె చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరగకుండా మోడీ ప్రభుత్వం మహిళలను అందులో గిరిజన మహిళలను తీవ్రంగా అవమానిస్తుంది అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ మహిళలకు ఈ వేదిక నుంచి తెలియపరచాలని అను కుంటు న్నాం అని అన్నారు పూలే అంబే ద్కర్ రాజ్యాధికార సమితి స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు యాదవ్ మాట్లాడుతూ భేటీ పడావో బేటి బచావో అనే నినాదము మోడీ మనసు నుండి వచ్చినది కాదు అది నామకే వస్తే మోడీ చెప్తున్నా నినాదం ఎందుకంటే ఢిల్లీలో గత 40 రోజుల నుండి మహిళా క్రీడాకారులను వేధిస్తున్న ఇంతవరకు బ్రిడ్జ్ భూషణ్ పై చర్యలు తీసుకోకుండా అతనిని అరెస్టుకు ఆమోదించకుండా అతని అరెస్టును అరెస్ట్ చేయుమని ఆదేశించకుండా మోడీ ప్రభుత్వం మహిళా క్రీడాకారులను అవమాని స్తూ మహిళల పట్ల వివక్షత చూపిస్తున్నటువంటి మోడీ ప్రభుత్వానికి కర్ణాటకలో జరిగిన ఫలితమే త్వరలో మహిళలు దేశమంతా ఇస్తారని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తూ తన సొంత రాష్ట్ర మైనటువంటి గుజరాత్ లో దాదాపు ఎన్సిఆర్బి చెప్పినటువంటి రికార్డు ప్రకారం రెండు సంవత్సరాలులలో 401 వేల మంది మహిళలు మిస్సింగ్ అయినారంటే మోడీ ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు సాక్షాత్తు కేంద్ర మహిళా కమిషన్ మహిళల పట్ల లైంగిక వేధింపులు అత్యాచా రాలు ఏవిధంగా జరుగుతున్నాయని ఆమె రుజువు చేయడానికి అన్నట్లు రాజధానిలో ఒంటరిగా రాత్రి 12 గంటలప్పుడు నడుచుకుంటూ వెళ్తే కేంద్ర మహిళా కమిషన్ను దుండగులు ఈడ్చుకుం టూ కారుకు కట్టేసి ఈడ్చుకుంటూ వెళ్లిన సందర్భాన్ని మోడీ మర్చిపోకూడ దని చెప్పి సందర్భంగా తెలియజే స్తున్న ఈ దేశంలో మహిళల పరిస్థితికి నిదర్శనం కేంద్ర మహిళా కమిషన్కు జరిగినటువంటి అవమా నము ఇలాంటి పరిస్థితులలో మహిళల హక్కులను హరించే విధంగా రాజ్యాంగాన్ని ప్రమాదం లోకి నెట్టి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి మనువాదాన్ని తీసుకొచ్చి తిరిగి మహిళలు వంటింటికి పరిమితం చేయాలని చూస్తున్న టువంటి బిజెపి ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికలలో కచ్చితంగా ఇంటికి పంపించే ప్రయత్నాలు చేస్తున్నారని పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు ఇప్పటికైనా మోడీ ప్రభుత్వము వాస్తవాలు తెలుసుకొని మహిళలు హక్కులను మహిళల పై జరిపే జరుగుతున్న హింసను అరికట్టే చర్యలు తీసుకొని పక్షంలో భవిష్యత్తులో జిల్లాలు అన్నిట్లో కూడా సమావేశాలు ఏర్పాటు చేసి రాష్ట్రమంతా ఒక ఆందోళన కార్యక్రమాన్ని తీసుకొచ్చే విధంగా భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేస్తాం అన్నారు

## గ్రామాల్లో ప్రజలకు పోలీసులు అవగాహన సదస్సు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జగ్గంపేట ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో జగ్గంపేట సంత మార్కెట్ వెనుక ఉన్నటువంటి సచివాలయం ఆవరణంలో బుధవారం రాత్రి స్థానికులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దాపురం డిఎస్పి లతా కుమారి, జగ్గంపేట సిఐబి సూర్య అప్పారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఎస్పి లతా కుమారి మాట్లాడుతూ ప్రస్తుత వేసవికాలం దృశ్య గ్రామాల్లో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. రాత్రి సమయంలో ఆరుబయట లేదా మేడపైన నిద్రించేవారు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. మీయొక్క ఇళ్లకు తాళాలు పటిష్టంగా వేసుకోవాలన్నారు. అలాగే రాత్రి సమయంలో బయట పడుకునే వారు విలువైన బంగారు వస్తువులు ఒంటిపై ధరించరాదన్నారు. ముఖ్యంగా వేసవి సెలవులకు, వివాహాది శుభకార్యాలకు ఇల్లు విడిచి కుటుంబ సమేతంగా వెళ్లేవారు ముందుగా జగ్గంపేట స్టేషన్ నందు సమాచారం అందించాలని కోరారు. అదేవిధంగా విలువైన వస్తువులు ఉంటే వాటిని బ్యాంకులో లాకర్స్ నందు భద్రపరుచుకోవాలని కోరారు. ముఖ్యంగా కాలనీలో నిషేధిత పదార్థాలైన గంజాయి, సారా అమ్మకాలు తయారీ వంటి వాటికి పాల్పడితే తక్షణం పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అనుమానిత వ్యక్తులు తారసపడితే పోలీసులకు తెలియజేయాలన్నారు. దీనిలో భాగంగా ఐదుగురు వ్యక్తులతో ఎస్పీ గారి ఉ త్తర్వులు మేరకు సొంత మార్కెట్, కృష్ణవేణి పేట పరిధిలో పీస్ కమిటీని నియమించారు. స్థానికుల నుంచి ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులు మొత్తం ఐదుగురితో ఈ యొక్క పీస్ కమిటీ ఏర్పాటు చేశారు. వీరు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ముఖ్యంగా జాతర సమయంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలన్నారు. మద్యం సేవించి వివాదాలకు దిగడం మంచి పద్ధతి కాదన్నారు. అనంతరం జగ్గంపేట సిఐ బి.సూర్య అప్పారావు మాట్లాడుతూ కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపిఎస్ గారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వారధి కార్యక్రమం ద్వారా రోడ్డు ప్రమాదాల నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జగ్గంపేట సిఐ బి.సూర్య అప్పారావు తెలిపారు. జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా, జడ్పిటిసి ఒమ్మి బిందు మాధవి రఘురామ్, జగ్గంపేట ఎస్ఐ సిహెచ్ విద్యాసాగర్ , జగ్గంపేట ఏఎస్ఐ నూకరాజు, స్టేషన్ సిబ్బంది, అధిక సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## మహానాడు ఏపీ రాజకీయాల్లో సరికొత్త మలుపు తిప్పింది: ముద్దరబోయిన



నూజివీడు, జూన్ 01, ప్రజాపాలన ప్రతినిధి: మహానాడు ఏపీ రాజకీయాల్లో సరికొత్త మలుపు తిప్పిందని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. నూజివీడు నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మహిళలకు పట్టంకట్టిన మహానాడు రోజు నుంచి వైసీపీ నేతలకు బ్యాండ్ బాజా ప్రారంభమయ్యిందన్నారు. మహానాడు తర్వాత రోజు 18 మంది వైసీపీ మంత్రులు బయటకు వచ్చి అనాలోచితంగా విమర్శలు చేస్తున్నారన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయలేని పరిస్థితి వైసీపీ ప్రభుత్వానిదే అన్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం ఎది, 45 ఏళ్ళకి ఫెన్షన్ ఎక్కడ..ఏదైనా చెయ్యాలంటే చంద్రబాబుకే సాధ్యం.చంద్రబాబు హయాంలో అభివృద్ధి- సంక్షేమం సమపాళ్లలో వుంటుందన్నారు. స్టేజి-దప్పు కనిపిస్తే పర్యాటక శాఖా మంత్రి ఊగిపోద్ది, ఆమె టీడీపీ మానిఫెస్టో గురుంచి ఉలిక్కిపడుతోంది. జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఏ ఒక్క పరిశ్రమ రాష్ట్రంలోకి రాలేదు ఫలితంగా ఉద్యోగ అవకాశాలు నానాటికి పడిపోతూ వస్తున్నాయి. పరిశ్రమలు తీసుకొొచ్చి ఉద్యోగాలు తెచ్చే సత్తా చంద్రబాబుకే ఉందన్నారు. 45 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు పింఛన్ ఇస్తానన్న జగన్ రెడ్డి ఆ మాట నిలబెట్టుకోలేకపోయాడన్నారు. కానీ మహిళలకు 1500 ఇచ్చే సత్తా చంద్రబాబుకి ఉంది. అమ్మకు వందనం ద్వారా పిల్లలందరికి రూ.15,000 ఇస్తారు. జగన్ పాలనలో గ్యాస్ ధరలు పెరిగి గ్యాస్ గురించి మహిళలు మర్చిపోయి కట్టెలు పొయ్యి జోలికెళ్తున్నారు. అది గమనించి చంద్రబాబు3 గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్నారు. మేనిఫెస్టో గురించి మాట్లాడుతున్న వైసిపి నాయకులకు చేతయితే 6 సిలిండర్లు ఇస్తానని జగన్ ని చెప్పమనండి. ఇచ్చేవారు చెపితే నమ్ముతారు, అబద్ధాలు చెప్పే జగన్ ని ఇక ఎవరు నమ్మడానికి సిద్ధంగా లేరన్నారు. యువత భవిష్యత్ అంటే నెలకు 5 వేలు సంపాదించడం కాదు, రోజుకు 5 వేలు సంపాదించాలని ప్రతి తల్లిదండ్రులు కోరుకుంటారు. ఇపుడు డ్రగ్స్, గంజాయికి అలవాటు పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారు. పిల్లోడు పాడయిపోతే తల్లి పడే బాధ గురుంచి విజయమ్మను అడిగితే చెప్పుద్ధి. పరిశ్రమలు, ఉద్యోగాలు తేవాలని జగన్ కి 4 ఏళ్ల తర్వాత తెలిసిందా అని ముద్దరబోయిన ప్రశ్నించారు.

## ఆర్టీసీ బస్సును కారు ఢీకొనడంతో ముగ్గురు మృతి



ఏర్పేడు ప్రజా పాలన ప్రతినిధి. ఏర్పేడు సమీపంలో మేర్ల పాక చెరువు దగ్గర పూతలపట్టు -నాయుడుపేట నేషనల్ హైవే లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్టీసీ బస్సును కారు ఢీకొనడంతో ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఇద్దరు పరిస్థితి విషమంగా ఉ ంది. ఏర్పేడు సిఐ గారి కథనం మేరకు మృతులు తెలంగాణ రాష్ట్రం, మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి కు చెందిన వారిని గుర్తించారు. వీరందరూ ఒకే కుటుంబానికి చెందిన వారు. మరణించిన వారిలో ఒక పాప షాని తక్షరి (4), అశోక్ (31), వెంకటమ్మ (61), మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. వారి పరిస్థితి విషమంగా ఉంది.

## అంకాలమ్మ గ్రామ దేవత ఆలయ నిర్మాణానికి భూమి పూజ



ఏర్పేడు ప్రజా పాలన ప్రతినిధి. ఏర్పేడు మండలం పెనుమల్లం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అంకాలమ్మ గ్రామ దేవత ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఏర్పేడు మండల వైసిపి ఇన్చార్జి గున్నేరు కిషోర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో శ్రీపురం చంద్రశేఖర్, శ్రీపురం హరిప్రసాద్, రాజా శేఖర్ రెడ్డి, కక్కుర్తి రామయ్య మొదలగు గ్రామ పెద్దలందరూ ఈ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పురుగులు మందు సేవించి వ్యక్తి ఆత్మహత్య



గోకవరం, ప్రజాపాలన జూన్ 1: గోకవరం మండలం కామరాజుపేట పంచాయతీ పరిధిలోని సింగరమ్మ అమ్మవారి ఆలయం సమీపంలో గండేపల్లి మండలం యర్రంపాలెం గ్రామానికి చెందిన పెద్దపాటి వెంకట్రావు (38)అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన బుధవారం రాత్రి జరిగింది. గోకవరం ఎస్సై ఎం వి ఆర్ రెడ్డి కథనం ప్రకారం పెద్దపాటి వెంకట్రావుకు భార్యా, కుమారుడు, కుమార్తై తో చిరు ఉద్యోగం చేసుకునే అతను కొన్ని పరిస్థితులలో ఆ ఉద్యోగాన్ని వదిలిన తర్వాత ఇంటి దగ్గరే ఉంటున్నాడని మరో వైపు అతను తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నడన్నారు. ఇంటి నుంచి ఆసుపత్రికి వెళ్ళుతున్నాట్లు చెప్పి బయటకు వెళ్ళిన వెంకట్రావు సింగరమ్మ అమ్మవారి ఆలయం వద్ద కు వచ్చి పురుగులు మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతుడు మేనళ్ళుడు రాంబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎం వి ఆర్ రెడ్డి తెలిపారు.

## అదుపుతప్పిన బైక్ ... ఉపాధ్యాయుడికి గాయాలు



గోకవరం ప్రజా పాలన జూన్ 1 :బైకు అదుపుతప్పి కింద పడిన ఉపాధ్యాయుడు గాయాలు పాలైన సంఘటన గురువారం గోకవరం మండలంలో జరిగింది. స్థానికులు కథనం ప్రకారం గంగవరం మండలం ఓజుబంద గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సారపు బాబురావు రాజమహేంద్రవరం నుండి గోకవరం వైపు వస్తూ ఉండగా గుమ్మలదొడ్డి గ్రామశివారు బైకు అదుపుతప్పి కింద పడిపోవడంతో బాబురావుకు గాయాలయ్యాయి అన్నారు. ఆ సమయంలో పలువురు వాహనదారులు వెంటనే 108 కి సమాచారము ఇవ్వడంతో బాధితుడు బాబురావును 108వాహనంలో గోకవరంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## వింటేజ్ వైబ్స్ తో పవన్, మహేష్ ఫ్యాన్స్.!



మన టాలీవుడ్ సినిమా దగ్గర ఆల్ టైం బిగ్గెస్ట్ స్టార్స్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మరియు సూపర్ స్టార్ మహేష్ బాబుల కాంబినేషన్ ఎవర్ గ్రీన్ అని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఏ విషయంలో అయినా కూడా వీరిద్దరి మధ్యనే బలమైన బాక్సాఫీస్ పోటీ, వీరిద్దరే ఒకరికొకరు సరిసాటి. అయితే ఈ సెన్సేషనల్ కాంబినేషన్ నుంచి ఒక్క మల్టీ స్టారర్ పడితే చూడాలని కోరుకునే కోట్లాది మంది ఫ్యాన్స్ ఉన్నారు.ఆ రకమైన మాస్ హిస్టీరియా చూపించిన ఈ ఇద్దరు స్టార్ హీరోస్ ఫ్యాన్స్ అయితే ఇపుడు మళ్ళీ చాలా ఏళ్ళకి వింటేజ్ మాస్ ట్రీట్ ని లేటెస్ట్ గా తమ గ్లింప్స్ లతో ఇచ్చారని చెప్పాలి. మొదటగా పవన్ నుంచి వచ్చిన “ఉస్తాద్ భగత్ సింగ్” లో పవన్ మార్క్ స్వాగ్ అండ్ లుక్స్ డైలాగ్ డెలివరీతో చూపించగా నిన్న మహేష్ నుంచి వచ్చిన “గుంటూరు కారం” నుంచి కూడా మహేష్ మళ్ళీ తన పాత సినిమాల్లో చూసిన వింటేజ్ మార్క్ ని చూపించాడు. దీనితో ఈ ఒక్క విషయంలో మాత్రం ఇద్దరు హీరోల అభిమానులు ఓ రేంజ్ హై లో అయితే ఉన్నారు.

## హాట్ టాపిక్ గా “ఆదిపురుష్” ప్రీ రిలీజ్ ఈవెంట్.!




ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన అవైటెడ్ పాన్ ఇండియా చిత్రం “ఆదిపురుష్” కోసం అందరికీ తెలిసిందే. బాలీవుడ్ దర్శకుడు ఓంరౌత్ తో ప్రభాస్ మొదటిసారి చేసిన బాలీవుడ్ ప్రాజెక్ట్ ఇది కాగా తెలుగులో కూడా ఏకకాలంలో అయితే తెరకెక్కింది. మరి ఇప్పుడు నెక్స్ట్ లెవెల్ హైప్ ఉన్న ఈ సినిమా కోసం ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తుండగా.ప్రస్తుతం సినీ వర్గాల్లో అయితే ఆదిపురుష్ మాసివ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కోసం పెద్ద ఎత్తున హాట్ టాపిక్ నడుస్తుంది. ఈ జూన్ 6న అత్యంత ఘనంగా తిరుపతిలో నిర్వహించనున్న ఈ ఈవెంట్ కి మేకర్స్ కోట్లలో ఖర్చు పెడుతున్నారట. ఊహించని లెవెల్ ఎలిమెంట్స్ ఆడియెన్స్ ని ఈ ఈవెంట్ నుంచి థ్రిల్ చేయనున్నాయని కూడా తెలుస్తుంది. అలాగే గతంలో ఏ ప్రీ రిలీజ్ కి కూడా చేయని సరికొత్త ప్లానింగ్ లను అయితే టీం ఇప్పుడు పరిశీలిస్తున్నారట. గతంలో ప్రభాస్ నుంచి బాహుబలి, సాహెూ సహా రాధే శ్యామ్ చిత్రాలకి చాలా యూనిక్ అండ్ గ్రాండియర్ ఈవెంట్స్ చూసాము వీటికి మించే ఆదిపురుష్ ప్రీ రిలీజ్ ఇపుడు ఉండబోతుంది అని ఆదిపురుష్ ఈవెంట్ కోసమే సర్వత్రా హాట్ టాపిక్ నడుస్తుంది.

## మోహన్ బాబు వంద కోట్ల సినిమా!



దాదాపు నాలుగు దశాబ్దాలుగా సినీ రంగంలో హవాను చూపిస్తూ దూసుకుపోతున్నారు కలెక్షన్ కింగ్ మోహన్ బాబు. విలన్గా మొదలైన ఆయన నట ప్రస్థానం ఆ తర్వాత హీరోగా క్యారెక్టర్ ఆర్టిస్టుగా నిర్మాతగా ఇలా పలు రకాలుగా కొనసాగింది. ఈ క్రమంలోనే సుదీర్ఘ ప్రయాణంలో ఆయన దాదాపు 500లకు పైగానే చిత్రాల్లో నటించారు. అయితే కొంత కాలంగా సినిమా వేగం తగ్గించారు.ఈ మధ్య కాలంలో పెద్దగా లీడ్ రోల్లో సినిమాలు చేయని మోహన్ బాబు.. గత ఏడాది 'సన్ ఆఫ్ ఇండియా' అనే చిత్రంతో వచ్చారు. కానీ దీనికి ఆశించిన రీతిలో ప్రేక్షకుల నుంచి స్పందన రాలేదు. ఫలితంగా ఈ మూవీ అతి తక్కువ వసూళ్లతో డిజాస్టర్గా మిగిలింది. దీంతో దీని తర్వాత మోహన్ బాబు మళ్లీ గ్యాప్ తీసుకున్నారు. దీనిపై ఆయన ఫ్యాన్స్ నిరాశగా ఉండిపోయారు.మనోజ్ వివాహం తర్వాత బయట ఎక్కడా కనిపించని కలెక్షన్ కింగ్ మోహన్ బాబు.. తాజాగా తిరుపతిలో కనిపించారు. గురువారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకున్న ఆయన.. బయటకు వచ్చిన తర్వాత మీడియాతో మాట్లాడారు. ముందుగా తిరుమలలో గతంలో కంటే ఏర్పాట్లు బాగున్నాయని చెప్పారు. తర్వాత సినిమాలపైనా కూడా మాట్లాడారు.తిరుమలలో దర్శనం అనంతరం మీడియాతో మాట్లాడిన మోహన్ బాబు త్వరలోనే భారీ ప్రాజెక్టును చేస్తున్నట్లు వెల్లడించారు. 'మేము త్వరలోనే వంద కోట్ల రూపాయల బడ్జెట్తో ఓ భారీ సినిమాను చేయబోతున్నాం. దీనికి సంబంధించిన వివరాలు అన్నీ విష్ణు బాబు త్వరలోనే వెల్లడిస్తాడు' అని చెప్పారు. దీంతో ఇప్పుడిది టాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్గా మారిపోయింది.ఫిలిం నగర్ ఏరియాలో వైరల్ అవుతోన్న సమాచారం ప్రకారం.. మోహన్ బాబు ప్రకటించిన వంద కోట్ల రూపాయల సినిమా చదువు గురించి ఇచ్చే ఓ మెసేజ్తో రాబోతుందట. ముఖ్యంగా మోహన్ బాబు యూనివర్శిటీ ఏర్పాటును ప్రస్తావిస్తూ ఈ చిత్రాన్ని తెరకెక్కించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఇందులో హీరోగా ఎవరు చేస్తారన్న దానిపై మాత్రం ఇంకా స్పష్టత రాలేదు. మొత్తానికి మోహన్ బాబు గట్టి ప్లాన్లోనే ఉన్నారని అర్థం అవుతోంది.

## మేమ్ ఫేమస్.. టార్గెట్ ఫినిష్




సాధారణంగా ఒక సినిమా ప్రేక్షకుల కు చేరువ కావాలంటే ప్రమోషన్స్ చాలా కీలకం. ఇవి ఎంత ఎక్కువగా ఉంటే అంత ఆ చిత్రానికి కలిసి వస్తుంది. దీనికి సరైన ఉదాహరణగా చెప్పుకోవాల్సిన మూవీనే 'మేమ్ ఫేమస్'. ఈ సినిమా కు ముందు యూనిట్ చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. అందుకే ఈ ఫిల్మ్ రిలీజ్ కు ముందే భారీ స్థాయిలో అంచనాలను ఏర్పరచుకుందని చెప్పాలి.సుమంత్ ప్రభాస్ హీరో గా నటించి తెరకెక్కించిన చిత్రమే 'మేమ్ ఫేమస్'. చాయ్ బిస్కెట్ ఫిల్మ్స్ బ్యానర్ పై అనురాగ్ రెడ్డి శరత్ చంద్రు మనోహరన్లు ఈ మూవీని నిర్మించారు. ఎన్నో అంచనాల నడుమ ఈ చిత్రం మే 26వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కానీ అనుకున్నట్లుగా కాకుండా దీని కి ఆరంభంలోనే మిక్స్ టాక్ వచ్చింది. రివ్యూలు కూడా అలాగే వచ్చాయి.ఆరంభం నుంచే మిక్స్ టాక్ ను దక్కించుకున్న 'మేమ్ ఫేమస్' మూవీ అంతగా రాణించదని అంతా అనుకున్నారు. అందుకు తగ్గట్లుగానే దీనికి ఓపెనింగ్ డేన వసూళు పెద్దగా రాలేదు. దీంతో ఇది టార్గెట్ ను చేరే అవకాశం లేదని ట్రేడ్ విశ్లేషకులు అంచనాలు వేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈ చిత్రం మిక్స్ టాక్తో సైతం మంచి వసూళ్లను రాబట్టి సత్తా చాటుకుంది.తక్కువ బిజినెస్ తోనే రిలీజ్ అయిన 'మేమ్ ఫేమస్' మూవీకి తెలుగు రాష్ట్రాల్లో టాక్తో సంబంధం లేకుండానే వసూళ్లు వచ్చాయి. ఇలా 6 రోజుల్లో ఈ సినిమా నైజాం ఏరియాలో రూ. 2.10 కోట్లు గ్రాస్ ఆంధ్రా సీడెడ్లో రూ. 1.41 కోట్లు మిగిలిన అన్ని ప్రాంతాల్లో కలిపి రూ. 1.08 కోట్లు రాబట్టింది. మొత్తంగా ఈ చిత్రం ఆరు రోజుల్లో రూ. 4.59 కోట్లు గ్రాస్ రూ. 2.23 కోట్లు షేర్ కలెక్ట్ చేసింది.రిలీజ్ కు ముందు మంచి హైప్ క్రియేట్ చేసుకున్న 'మేమ్ ఫేమస్' మూవీకి ఓవరాల్గా రూ. 2 కోట్లు బిజినెస్ జరిగింది. దీంతో రూ. 2.20 కోట్లు షేర్ వసూలు చేస్తేనే ఇది హిట్ అవుతుందని ట్రేడ్ వర్గాలు తెలిపాయి. ఇక ఈ చిత్రం ఈ టార్గెట్ ను ఆరు రోజుల్లోనే చేరుకుని క్లీన్ హిట్గా నిలిచింది. దీంతో 2023లో టాలీవుడ్లో హిట్టైన 13వ సినిమాగా ఇది నిలిచింది. దీని పై చిత్ర యూనిట్ ఖుషీగా ఉంది.

## బెల్లంకొండ బ్రదర్స్ మధ్య వ్యూహాలేం లేవు!



నిర్మాత బెల్లంకొండ సురేష్ వారసులుగా ఎంట్రీ ఇచ్చిన సాయి శ్రీనివాస్..గణేష్ సుపరిచితమే. తనయుల సక్సెస్ కోసం తండ్రి ఎంతో ఆరాటపడుతున్నాడు. ఇద్దర్నీ స్టార్ హీరోల గా చూసుకోవాలన్నది ఆ తండ్రి డ్రీమ్. సాయి శ్రీనివాస్ తో 'ధూమ్' లాంటి సినిమా...చిన్న కుమారుడిని రొమాంటిక్ స్టార్ గా ఆవిష్కరిం చాలన్నది ఆయన ప్లాన్. ఎప్పటికైనా తనయులిద్దర్ని పాన్ ఇండియా స్టార్లుగా ప్రేక్షకులు మెచ్చుకోవాల న్నది ఆ తండ్రి ఆరాటం. బ్యాకెండ్ లో ఉన్న తండ్రి తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు.అవకాశాల పరంగా ఖాళీ లేకుండా సినిమాలు చేస్తున్నారంటే? ఆయనే కారణం. ఇప్పుడిప్పుడే పరిశ్రమలో సొంత ఐడెంటిటీ ని క్రియేట్ చేసుకుంటారు. ఎవరికి వారు ఎదిగే ప్రయత్నం చేస్తున్నారు. తండ్రి ఇమేజ్ నుంచి బయటకొచ్చి అవకాశాలందుకోవడానికి తమ వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. త్వరలో 'నేను స్టూడెంట్ ని సార్' అంటూ గణేష్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు గణేష్. ఈ నేపథ్యంలో అన్నదమ్ముల కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు.'మంచి నటుడిగా నన్ను నేను నిరూపించుకోవాలి. దర్శకనిర్మాతల్లో నా పైన ప్రత్యేకమైన నమ్మకాన్ని సృష్టించుకోవాలి. అందుకే మొదటి పది సినిమాల్ని పది భిన్నమైన కథలతో చేయాలనుకుంటున్నా. అందులో భాగంగానే నా నుంచి సినిమాలన్నీ వస్తాయి. 'నేను స్టూడెంట్ ని సార్' అన్నది అలా సెట్ చేసిన ప్రాజెక్ట్. కొత్త తరం థ్రిల్లర్ సినిమా ఇది. ఇక ఇంట్లో సినిమాలకు సంబంధించి ఎలాంటి చర్చలు జరగవు. మా అన్న ఒకలాంటి సినిమాలు చేస్తుంటే.. నేను అందుకు భిన్నమైనా సినిమాలే చేయాలనేమీ లేదు. అలాంటి వ్యూహాలు కూడా మా దగ్గర లేవు. ఎవరికి నచ్చిన కథలు..ఎవరి ప్లానింగ్ ప్రకారం వాళ్లు చేసుకుంటూ వెళ్లడమే. నా వరకూ రకరకాల జోనర్లు చేయాలన్నది ఆలోచన.' స్వాతిముత్యం 'ఆశించిన ఫలితాలు సాధించనప్పటికీ మంచి సినిమా చేసానని ఇప్పటికీ మెచ్చుకుంటున్నారు. నేను స్టూడెంట్ ని సార్ తర్వాత క్రైమ్ కామెడీ జానర్లో ఓ సినిమా చేస్తున్నా' అని అన్నారు.

## టర్కీలో విజయ్ దేవరకొండ తో సమంత



యువ నటుడు విజయ్ దేవరకొండ తో సమంత రూత్ ప్రభు ప్రస్తుతం కలిసి నటిస్తోన్న మూవీ ఖుషి. శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ లవ్ స్టోరీ మూవీ పై మొదటి నుండి విజయ్, సమంత ఫ్యాన్స్ తో పాటు ఆడియన్స్ లో కూడా మంచి అంచనాలు ఉన్నాయి. హేషం అబ్దుల్ వాహబ్ సంగీతం అందిస్తున్న ఈ మూవీ నుండి ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ సాంగ్ నా రోజా నువ్వే అందరినీ ఆకట్టుకుని మంచి స్పందన రాబట్టింది.త్వరలో ఈ మూవీ నుండి సెకండ్ సాంగ్ ని రిలీజ్ చేయడానికి యూనిట్ సిద్ధం అవుతోంది. తాజాగా ఖుషి షూటింగ్ టర్కీ లో జరుగుతుండగా అక్కడి ఒక హెూటల్ లో విజయ్ తో కలిసి సరదాగా దిగిన ఒక పిక్ ని కొద్దిసేపటి క్రితం తన ఇన్స్టాగ్రామ్ లో పోస్ట్ చేసారు సమంత. తన బెస్ట్, వరస్ట్, హై, లోస్ చూశానని తన వంటి ఫ్రెండ్స్ ఎప్పటికీ ఉండిపోతారని విజయ్ ని ఉద్దేశించి పిక్ తో పాటు సమంత పెట్టిన పోస్ట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com